# CHIRU PREMA

SANGEETHA
GOWDUPERU

BlueRose ONE .com DIY
Stories Matter

© Sangeetha Gowduperu 2023

All rights reserved by the author. No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted in any form or by any means, electronic, mechanical, photocopying, recording, or otherwise, without the prior permission of the author.

Although every precaution has been taken to verify the accuracy of the information contained herein, the author and publisher assume no responsibility for any errors or omissions. No liability is assumed for damages that may result from the use of the information contained within.

Title: chiru prema
Language: Telgu
Character set encoding: UTF-8

First published by

BlueRose ONE.com DIY
Stories Matter

An Imprint of BlueRose Publishers

Head Office: B-6, 2nd Floor,
ABL Workspaces, Block B, Sector 4,
Noida, Uttar Pradesh 201301
M: +91-8882 898 898

BlueRose ONE .com DIY
Stories Matter

# FOREWORD

ప్రేమ ఇది ఎంత మధురమైనదో అందరికి తెలుసు. ఈ అనుభూతి ప్రేమలో పడిన వారికి మాత్రమే సొంతం.ఈ ప్రేమలో పడని వారు చాలా తక్కువ మంది ఈ ప్రపంచంలో. ప్రతి ఒక్కరు ఏదో ఒక రోజు, ఏదో ఒక గడియలో, ప్రేమలో పడిన వారే .ఈ ప్రేమకు కులాలు, మతాలు, ఆస్తులు, అంతస్తులు, దేశం, భాష, చివరికి అందం ఏది కూడా అడ్డ రాదు కదా? ఒక్క సారి ప్రేమలో పడితే ప్రేమించిన వ్యక్తి అందరి కన్నా అందంగా కనిపిస్తారు వారి కంటికి కదూ? మరి ఇలాంటి ప్రేమ కథను ఒకటి మీతో చెప్పాలి. ఈ ప్రేమ ఎలా దేశాంతరాలు దాటి ఇద్దరి మనసుని కలిపిందో మీరు తెలుసుకోవాలి. ఈ కథను మీకు చెప్పడానికి నేను ఎంతో ఆతృతగా ఉన్నాను, “మరి!ప్రేమలో మునిగి తేలడానికి” మీరు సిద్ధంగా ఉన్నారు కదూ?

# PREFACE

Write or paste your content here…

# CONTENTS


COPYRIGHT DECLARATION II

FOREWORD V

PREFACE VII

CHAPTER 1
PART PAGE 13

CHAPTER 2
హాసిని అమెరికాకి బాట 19

CHAPTER 3
హాసిని రాహుల్ మొదటి పరిచయం 27

CHAPTER 4
రాహుల్ హాసినిని ప్రేమిస్తున్నాడా? 35

CHAPTER 5
హాసిని లో చిగురించిన ప్రేమ ! 43

CHAPTER 6
ప్రజ్ఞ వేసిన ప్లాన్ 51

CHAPTER 7
ఒంటరిగా రాహుల్ హాసిని ! 57

CHAPTER 8
ప్రజ్ఞ ప్రేమను తెలుసుకున్న హాసిని ! 65

CHAPTER 9

రాహుల్ ప్రేమను నిరాకరించినా హాసిని !! 71

CHAPTER 10
రాహుల్ ప్రజ్ఞ ప్రేమను అంగీకరిస్తాడా ? 73

CHAPTER 11
హాసిని ఎక్కడుంది? 81

86

# CHAPTER 1
# PART PAGE

## చాప్టర్ 7

ఇక మరుసటి రోజు రాహుల్, హాసినిని తన కాలేజీ లో చేర్పిస్తాడు. హాసిని కి ఇంగ్లీష్ మాట్లాడటం సరిగ్గా రాదూ, అందుకే తనకు ఇతరులతో మాట్లాడాలంటే భయం. ఆ భయాన్ని పోగొట్టాలంటే తను పై చదువులు చదివితేనే మంచిది అని అనుకుంటాడు రాహుల్.అంతే కాకుండా, ఒకే కాలేజీ లో అయితే రోజు హాసిని తో మాట్లాడటానికి కూడా టైం దొరుకుతుంది అని అనుకుంటాడు.హాసిని కి అయితే చాలా సంతోషం , తన చదువును కంటిన్యూ చేస్తున్నందుకు , కొత్త వ్యక్తులు, అంతా కొత్తగా ఉన్నా,రాహుల్, ప్రజ్ఞ పక్కనే ఉంటారు అన్న ధైర్యం తనకి.ఇక ఫస్ట్ డే క్లాస్ అయితే కొంచెం కన్ఫ్యూషన్ గా ఉన్నా ,ఎలాగో మేనేజ్ చేసింది హాసిని. ఇక ఇంటికి వెళ్ళే సమయంలో రాహుల్ ని కలిసి థాంక్స్ చెప్పాలనుకుంటుంది హాసిని. అందుకే తన కోసం వెతుకుతూ ఉంటుంది. రాహుల్ కాలేజీ కాంటీన్ లో కూర్చొని ఉంటాడు. రాహుల్ దగ్గరకు వస్తుంది హాసిని.రాహుల్, హాసినిని చూస్తాడు, హాయ్ హాసిని , ఎలా ఉంది ఫస్ట్ డే క్లాస్ అని అడుగుతాడు రాహుల్.ఏదో మేనేజ్ చేసాను రాహుల్, కానీ" నా

స్టడీస్ కంటిన్యూ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది , ఇదంతా నీ వల్లే జరిగింది. థాంక్ యు సో మచ్" రాహుల్, నువ్వు చేసిన ఈ హెల్ప్ ఎప్పటికి మరచిపోలేను అని అంటుంది హాసిని.హాసీ ఎందుకు ఆలా మాట్లాడుతున్నావ్ ? నువ్వు నా ఫ్రెండ్ వి నీ కోసం ఆ మాత్రం చేయకూడదా? దీనికే పెద్ద పెద్ద మాటలును చెప్పి నన్ను దూరం చేస్తున్నావ్ అని అంటాడు రాహుల్. హాసిని రాహుల్ ని చూసి నవ్వుతుంది. తన చిరునవ్వు ను చూడగానే రాహుల్ మనసు చాలా సంతోషిస్తుంది. ఫ్రెండ్ ఏంటి ,? నువ్వు ఒప్పుకుంటే నిన్ను ఇక్కడే పెళ్లి చేసుకోవాలని ఉంది అని మనసులో అనుకుంటాడు రాహుల్. నీతో నా మనసులోని మాట చెప్పాలని ఉంది, కానీ చెప్పాక ఏమంటావో అనే భయం వేస్తుంది అని అనుకుంటాడు రాహుల్.అయినా ఇకపై నిన్ను చూడటానికి ఇంకా సాకులు వెతుకోవలసిన పని లేదు. రోజు నిన్ను ఇక్కడే చూసుకుంటాను అని అనుకుంటాడు రాహుల్."హే హాసిని, ఏమైనా తింటావా ?అని అడుగుతాడు రాహుల్.లేదు రాహుల్, ఇంటికి వెళ్తాను అని అంటుంది హాసిని. సరే పద !నిన్ను డ్రాప్ చేస్తాను అంటాడు రాహుల్ .లేదు రాహుల్, ప్రజ్ఞ వస్తానంది, తనకోసమే వెయిట్ చేస్తున్నాను అని అంటుంది హాసిని. అవునా , కానీ ప్రజ్ఞ ఏదో పని ఉంది ,స్నేహతో వెళ్ళాలి అని అందే అని అంటాడు రాహుల్.వీళ్లిద్దరు మాట్లాడుతూ ఉండటం దూరం నుండి స్నేహ, ప్రజ్ఞ చూస్తారు. అప్పుడు స్నేహ , ప్రజ్ఞ ! రాహుల్ హాసినిపై కొంచెం ఎక్కువ కేర్ తీసుకుంటున్నట్టు ఉన్నాడు కదా? తను పరిచయం అయ్యాక, మనతో బయటికి రావడమే మానేసాడు, ముందులా లేడు"అని అంటుంది

స్నేహ. నేను అదే గమనిస్తున్నాను అని అంటుంది ప్రజ్ఞ.

ఇక రాహుల్, హాసిని నువ్వు వెయిట్ చెయ్యడం వేస్ట్. పదా నేను డ్రాప్ చేస్తాను అని హాసిని ని తీసుకువెళ్తాడు. ఇదంతా చూస్తున్న ప్రజ్ఞకు చాలా కోపం వస్తుంది.నేను చెల్లి, చెల్లి అని నెత్తిన పెట్టుకున్నాను. కానీ ఇది ఇప్పుడు నా ప్రేమకే అడ్డుగా వచ్చేలా ఉంది. అసలు రాహుల్ కి తనని ఎందుకు పరిచయం చేసానా? అని అనుకుంటుంది ప్రజ్ఞ.ఎలాగైనా వీరిని దూరం చేయాలి అని అనుకుంది ప్రజ్ఞ.సరియైన టైం కోసం ఎదురు చూస్తుంది ప్రజ్ఞ. కానీ ప్రజ్ఞ ఎంత ప్రయత్నించిన , వారి స్నేహం ఇంకా దగ్గర అవుతుందే కానీ దూరం అవటం లేదు. అలా ఆరు నెలలు గడుస్తాయి.రాహుల్ కి హాసిని మరింత దగ్గర అవుతుంది.కాలేజీ లో అందరికి వారు మంచి ఫ్రెండ్స్ అని తెలిసేలా ఫేమస్ అవుతారు మరి.

అలా ఒక రోజు రాత్రి , ప్రజ్ఞ , హాసిని ఇద్దరు బెడ్ మీద పడుకొని ఉంటారు. అప్పుడే రాహుల్ దగ్గర నుండి ఫోన్ వస్తుంది హాసినికి . హాసిని తీసి చూస్తుంది. అరే! హాసిని నీకు మొబైల్ ఎక్కడిది? అని అడుగుతుంది ప్రజ్ఞ. అది ప్రజ్ఞ, రాహుల్ గిఫ్ట్ ఇచ్చాడు అని అంటుంది హాసిని. అంతలోనే

రాహుల్ మరలా కాల్ చేస్తాడు. హాసిని ఒక్క నిమిషం ప్రజ్ఞ , అని కాల్ మాట్లాడటానికి రూమ్ నుండి బాల్కనీ కి వస్తుంది. హలో హాసిని , అని అంటాడు రాహుల్. హాయ్ రాహుల్, ఏంటి?ఈ టైం లో కాల్ చేసావ్ అని అడుగుతుంది హాసిని. ఏమి లేదు హాసిని ఊరికే ఫోన్ చేసాను.తిన్నావా? అని అడుగుతాడు రాహుల్. హ ఇప్పుడే తిని రూమ్ లోకి వచ్చాను రాహుల్ . నువ్వు తిన్నావా అని అడుగుతుంది హాసిని. హ హాసిని తిన్నాను. నువ్వు యేవో, నోట్స్ కావాలని అడిగావు కదా? నేను నాకు తెలిసిన ఫ్రెండ్ ని అడిగాను. తను షేర్ చేసాడు. అది నీకు షార్ చేస్తాను చూడు , నీకు యూస్ అవుతుంది అని అంటాడు రాహుల్. థాంక్స్ రాహుల్ అని అంటుంది హాసిని. ఇలా వాళ్లిదరు చాలా సేపు మాట్లాడుకుంటారు . ఇక రూమ్ లోకి వస్తుంది హాసిని.

అప్పుడు ప్రజ్ఞ , హాసిని నువ్వు రాహుల్ గురించి ఏమనుకుంటున్నావ్ ?అని అడుగుతుంది . ఏమి ఉంది ప్రజ్ఞ , తను నాకు మంచి ఫ్రెండ్,నా స్టడీస్ కి హెల్ప్ చేసాడు. తన మీద గౌరవం కూడ అని అంటుంది హాసిని.అప్పుడు ప్రజ్ఞ హాసిని నీతో ఒకటి చెప్పాలి అని అంటుంది. ఏంటి ప్రజ్ఞ అని అడుగుతుంది హాసిని."హాసిని, నేను రాహుల్ మంచి ఫ్రెండ్స్ అని మీ అందరికి తెలుసు.అతను ఎంతో మంచి వాడు.తను చేసే ప్రతి పనికి నేను చాలా అట్ట్రాక్ట్ అయ్యాను , మా ఫ్రెండ్షిప్ ఎప్పుడు ,ప్రేమగా మారిందో నాకే తెలియదు"అని అంటుంది ప్రజ్ఞ. ప్రజ్ఞ మాటలకి హాసిని కి గుండె

పగిలినంత పని అయింది. కళ్ళలో నీరు ఆగడం లేదు. అయినా సర్దుకొని వింటుంది హాసిని.

అప్పుడు ప్రజ్ఞ , రాహుల్ కి కూడా నేనంటే ఇష్టమే ..అందుకే ఎంతో మంది తన చుట్టూ తిరుగుతూ ఉన్నా , ఎవరిని పట్టించుకోకుండా నాతో మంచి స్నేహం చేస్తున్నాడు అని అంటుంది ప్రజ్ఞ.అసలు రాహుల్ నన్ను ఎంత అభిమానిస్తాడో నువ్వు చూస్తున్నావుగా? అని అడుగుతుంది ప్రజ్ఞ.హాసిని కి నాలుక ఎండిపోతుంది. ఏమి చెప్పాలో తెలియడం లేదు. అవును అని అంటుంది హాసిని .అవును హాసిని , రాహుల్ కి కూడా నామీద ప్రేమ ఉంది. అయినా బయటపెట్టడం లేదు . అందుకే నేనే తనకు నెక్స్ట్ వీక్ నా బర్త్ డే రోజు ప్రపోజ్ చేద్దాం అని అనుకుంటున్నాను అని అంటుంది ప్రజ్ఞ.హాసిని ఈ మాటలు వినగానే ఏడుపు ఆగడం లేదు. ప్రజ్ఞ నేను వాటర్ తీసుకువస్తాను అని అక్కడి నుండి బయటికి వస్తుంది హాసిని.హాసిని కిచెన్ లోకి వచ్చి గట్టి గా ఏడుస్తుంది. కొంచేము సేపు ఆలోచిస్తుంది. అయినా నేను ఎందుకు ఏడుస్తున్నాను ?ప్రజ్ఞ ,రాహుల్ , నా అక్క నా ఫ్రెండ్ వీరు ఇద్దరు కలవడం మంచి విషయమే కదా ? నేనేందుకు ఏడవాలి? అయినా రాహుల్ నా మీద చూపిస్తున్న జాలిని నేను తప్పుగా అర్ధం చేసుకున్నాను , అసలు నేను మధ్యలో వచ్చాను.నేను వీరి ఇద్దరి ప్రేమకు ఎందుకు అడ్డుగా నిలబడాలి? అని అనుకుంటుంది హాసిని. అప్పుడే తన మనసులో రాహుల్ మీద ఉన్నా ప్రేమను

చంపుకుంటుంది.ఇకపై ఎప్పుడు రాహుల్ కి నేను దగ్గర అవ్వకూడదు, తనతో మాట్లాడకూడదు అని అనుకుంటుంది హాసిని.

# CHAPTER 2
# హాసిని అమెరికాకి బాట

అది ఒక అందమైన పూలతోట, చుట్టూ రోజా పూల సువాసన, అందులో ఒక అందమైన అమ్మాయి అలా నడుస్తూ  ఉంది . ఎవరో ఒక అబ్బాయి స్వరం ఆ అమ్మాయిని పిలుస్తూ ఉంది, ఆ స్వరం విని తనని వెతుక్కుంటూ పరుగులు తీసింది ఆ అమ్మాయి. ఒక అబ్బాయి ఆ పూల తోట మధ్యలో బెంచ్ మీద కూర్చొని ఆ అమ్మాయి పేరుని పదే పదే పిలుస్తూ ఉన్నాడు,ఆ అమ్మాయి పరుగులు తీస్తూ ఆ అబ్బాయి కూర్చున్న బెంచ్ దగ్గరికి వస్తుంది . అతని ముఖం కనిపించటం లేదు ఎందుకంటే తను వెనుకకి తిరిగి కూర్చున్నాడు. ఎవరా?అని తెలుసుకోవడానికి ఆ అమ్మాయి ఆ అబ్బాయి భుజం మీద చెయ్యి వేస్తుంది.అంతలోనే పెద్దగా కార్ హార్న్ సౌండ్. ఆ సౌండ్ కి కళ్ళు తెరుస్తుంది మన  హీరోయిన్, తన పేరే "హాసిని "

కట్ చేస్తే అది హైదరాబాద్ ఎయిర్పోర్ట్, అందరూ బిజీ బిజీగా అటూ ఇటూ ఫ్లయిట్  కోసం పరుగులు తీస్తున్నారు . ఒక వైపు అనౌన్సమెంట్స్,ఇంకో వైపు చెకింగ్స్ అంటూ అంతా హడావిడిగా ఉంది అక్కడ. అప్పుడే ఎయిర్పోర్ట్ ముందు ఒక కార్ వచ్చి ఆగుతుంది

.అందులో నుండి బ్లాక్ కలర్ కోర్ట్ అండ్ సూట్ తో ఒక వ్యక్తి దిగుతాడు ఈయనే మన హీరోయిన్ యొక్క బాబాయి, పేరు నవీన్ .అతని వెనుకే అతని భార్య నీలిమ కూడా దిగుతుంది.చాలా స్టైల్ గా టిపిటప్ గా రెడీ అయ్యి కళ్ళజోడు నెత్తిన పెట్టుకొని మరి దిగింది నీలిమ .తర్వాత వారి కూతురు ప్రజ్ఞ కూడా దిగుతుంది. ప్రజ్ఞ చాలా మంచి అమ్మాయి, తన తల్లిలా కాదు, భారత దేశం అన్నా, వారి సంప్రదాయాలు అన్నా, వారి కట్టుబాట్లు అన్నా ఎంతో ఇష్టం ప్రజ్ఞకు.ఇక చివరిగా మన హాసిని ఎంతో భారంగా దిగుతుంది.తన ముఖం మీద చిరునవ్వు లేద . ఇక మల్లి ఎప్పటికి ఇక్కడికి తిరిగి రాలేను అనుకుంటూ గుండెల్లో ఎంతో భాధగా కార్ దిగుతుంది హాసిని.

అసలు హాసిని కి ఏమైందో, తను ఎందుకు భాధ పడుతుందో తెలుసుకోవాలంటే , మీకు హాసిని యొక్క గతం తెలియాలి .

హాసిని, ఆ పేరుకు తగినట్టే నవ్వుతూ,అందరూ తన వాళ్ళే అనుకుంటూ మెలిగే గుణం కలిగిన అమ్మాయి.హాసిని ఉండేది అనంతసాగరం, చిన్న మారుమూల పల్లెటూరు.హాసిని తండ్రి చిన్న వయస్సులోనే ఒక ప్రమాదంలో మరణించాడు . తల్లి రేణుక ఎంతో కష్టపడి హాసినిని చదివిస్తూ వచ్చింది .హాసిని చిన్న వయస్సు నుండే తల్లి పడే కష్టాన్ని చూస్తూ

బతికిన అమ్మాయి. తాను  ఎప్పుడు తన తల్లి తో అంటూ ఉండేది ."అమ్మా!నేను పెద్దాయ్యాక నిన్ను ఇలా కష్టపడి నివ్వను , నేను పెద్ద ఆఫీసర్ అయ్యి నిన్ను కారులో తిప్పుతాను " అని .తల్లి రేణుక హాసిని మాటలకి ఎంతో మురిసి పోయేది .హాసిని ఎంతో కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల్లో స్టేట్ రాంక్ తెచ్చుకుంది . ఎంత మంచి మార్కులు వచ్చినా, పై చదువులు చదవడానికి డబ్బు లేకుండా పోయింది హాసినికి. ఇంటర్ చెయ్యాలంటే కనీసం పక్క ఊరికైనా వెళ్ళాలిగా మరి.కానీ తల్లి ఆరోగ్యం కూడా బాగా ఉండటం లేదు . అందుకే పక్క ఊరిలో ఉండే ఒక షూ ఫ్యాక్టరీలో లెక్కల పనికి చేరింది హాసిని. రెండు నెలలు కష్టపడి పని చేసి తన ఇంటర్ కి కావలసిన డబ్బు ని అయితే సమకూర్చుకుంది. అప్పటికి ఇంటర్ చదువుతూ తల్లి ని చూసుకోవడానికి కాలేజీ దగ్గరలోనే చిన్న హోటల్ లో పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ,ఎలాగో ఇంటర్ ని అయితే పూర్తి చేసుకుంది . ఈ రెండు ఏండ్లు ఎలా,ఎంత కష్టాంగా గడిచాయో హాసినికి  మాత్రమే తెలుసు. హాసిని కంప్యూటర్ ఇంజనీర్ కావాలనే కోరిక కానీ తనకు చదివే అవకాశమే లేకుండా పోయింది. అమ్మ ఆరోగ్యం మరింత క్షీణించడం గమనించి. తాను పట్నం వెళ్లి చదువుకో లేక పక్క ఊరిలోనే ఒక డిగ్రీ కాలేజీ లో చేరడానికి నిశ్చయించుకుంది. హాసిని పడుతున్న కష్టం గమనించిన ప్రిన్సిపాల్ తనకు స్కాలర్షిప్ లో ఫ్రీ గా చదుకునే అవకాశం ఇచ్చారు . ఆలా తాను పార్ట్ టైం జాబ్ చేసుకుంటూ డిగ్రీ కూడా పూర్తి చేసుకుంది.కాలేజీ అయినా వెంటనే ఒక మంచి కంపెనీ లో జాబ్ కూడా వచ్చింది. ఇక ఏమి కష్టాలు లేవు తల్లిని బాగా చూసుకోవచ్చు అని

అనుకునే లోపే తల్లి సడన్ గా ఒక రోజు రక్తం వాంతులు చేసుకుంది.

హాసిని ఎంతో భయపడింది. తల్లిని వెంటనే హాస్పిటల్ కి తీసుకెళ్లి అన్ని టెస్ట్ లు చేయించింది. రిపోర్ట్స్ చూసిన డాక్టర్ తల్లికి బ్లడ్ కాన్సర్ అని నిర్ధారించారు. హాసిని గుండె అక్కడికక్కడే పగిలిపోయింది. "ఏంటి డాక్టర్ మీరు చెబుతున్నది, బ్లడ్ కాన్సర్ ఏంటి ? ఇన్ని రోజులు ఆయాసం అంటుంది కానీ ఇప్పుడు ఇంత పెద్ద జబ్బు అంటున్నారు ఏంటి?" అని అడుగుతుంది హాసిని. ఎలాగైనా తల్లిని కాపాడమని డాక్టర్ ని బతిమాలు కుంటుంది హాసిని. కానీ డాక్టర్ " సడెన్ గ ఈ ప్రాబ్లెమ్ రాలేదు... తనకు ఎన్నో రోజుల నుండి వాంతులు అయి ఉండొచ్చు... కానీ మీ తల్లి మీకు చెప్పి ఉండకపోవచ్చు, కానీ ఇప్పుడైతే చాలా ఆలస్యం అయ్యింది .తనని బ్రతికించటం చాలా కష్టం .లాస్ట్ స్టేజి లో ఉంది" అని చెబుతారు డాక్టర్. హాసిని సగం అక్కడే చనిపోయినంత పని అయ్యింది. ఏ దిక్కు తోచలేదు . ఉన్న కొన్ని రోజులైనా తన తల్లిని బాగా చూసుకోవాలి, కానీ ట్రీట్మెంట్ కి ఎలా అని ఆలోచిస్తూ ఉండగా, తన బాబాయి నుండి కాల్ వస్తుంది. బాబాయి నవీన్ కి జరిగిన విషయం చెప్పి ఎంతో ఏడుస్తుంది హాసిని .

నవీన్ హాసినికి ఎంతో ధైర్యం చెప్పి , తల్లి ట్రీట్మెంట్ కి డబ్బుని పంపిస్తూ ఉంటారు. కానీ పిన్ని నీలిమకి మాత్రం ఇది అస్సలు ఇష్టం ఉండదు. అందుకే ఎన్నో సార్లు హాసిని కాల్ చేసిన మాట్లాడకుండా పెట్టేస్తుంది నీలిమ. ఇది ఇలా ఉండగా మూడు నెలలు ట్రీట్మెంట్ తీసుకున్న కూడా తల్లి కి ఎలాంటి ప్రయోజనం ఉండదు.రేణుకకు ఆరోగ్యం చాలా క్షీనిస్తుంది. హాసినికి తెలుసు ఇక తన తల్లి తనకు లేదని , బాబాయికి ఫోన్ చేస్తుంది హాసిని. నవీన్ "భయపడకు హాసిని, మేము వెంటనే వస్తున్నాము"అని అంటాడు. కానీ నవీన్ వచ్చే లోపే రేణుక మరణిస్తుంది .

హాసిని బ్రతుకు చీకటిమయం అయిపోయింది. ఉన్న ఒక్క ఆదరణ ఇంకా లేదు. తల్లి లేని ఒంటరి అయ్యింది హాసిని. అనాధగా తన మిగిలిన జీవితం ఎలా? ఇన్ని అనుకుంటూ ఉండగా నవీన్ వస్తాడు. అప్పటికే రేణుకకు అంతిమ సంస్కారం జరిగి పోతుంది. ఒంటరిగా ఆ ఇంట్లో ఏడుస్తున్న హాసినిని చూడగానే నవీన్, ప్రజ్ఞ గుండె కరిగి పోతుంది. హాసిని నువ్వు ఇక్కడ ఉండకు మాతో పాటె అమెరికాకి రావాలి అని హాసినిని బతిమాలు కొనిన హాసిని కి అది ఇష్టం లేదు . తల్లి జ్ఞాపకాలతో అక్కడే ఉండాలి అనుకుంటుంది హసీని . కానీ ప్రజ్ఞ , హాసినిని ఒప్పించి అమెరికాకు రెడీ చేస్తుంది. హాసినిని అమెరికాకు తీసుకెళ్లడం

నీలిమకు కొంచెం కూడా ఇష్టం లేదు. ఇక ఏమి చేస్తుంది ,భర్త, కూతురు ఒకే వైపుగా ఉంటె . సరేలే ఒక పని మనిషిగా నాకు సహాయం ఉంటుంది అనుకుంటుంది నీలిమ తన మనసులో . ఆలా హాసిని పయనం అనంతసాగరం నుండి హైదరాబాద్ వరకు సాగింది.

ఇక హైదరాబాద్ ఎయిర్పోర్ట్ కి వచ్చాక హాసిని కి అంత కొత్తగా ఉంది , ఎయిర్పోర్ట్ టీవీ లో చూసిందే కానీ దగ్గరగా చూడటం మొదటి సారి కదా ! అందులోనూ హాసిని లంగా ఓణిలో ఉంది. అందరూ తనని ఒకలా చూస్తున్నారు అన్న ఫీలింగ్ వచ్చింది హాసినికి.కంగారుగా ఉన్న హాసినిని ప్రజ్ఞ గమనించింది. "హాసిని ఎందుకు భయపడుతున్నావ్?. మేమంతా ఉన్నాం కదా భయపడకు ఇదిగో ఇలా చూడు” అంటూ హాసిని తో కబుర్లు చెబుతూ హాసిని కంగారును తగ్గించింది ప్రజ్ఞ .ఆలా హాసిని అమెరికాకు వచ్చేసింది. అమెరికా అందులోనూ లోస్ ఏంజిల్స్, అమెరికా రాజధాని . పెద్ద పెద్ద భవనాలు ,కారులు, ఆ విశాలమైన రోడ్ లు చూస్తే ఒక స్వర్గలోకంలా అనిపించింది హాసినికి . ఇక మన హాసిని అమెరికా లో ఎలా మెదుగుతుందో చూడాలి మరి!

# CHAPTER 3
# హాసిని రాహుల్ మొదటి పరిచయం

చాప్టర్ 2

అది ఒక కాలేజీ ఫుట్బాల్ గ్రౌండ్. అందరునొకతే కేకలు "రాహుల్,రాహుల్, రాహుల్" అంటూ అప్పుడు వచ్చాడు మన హీరో . రాహుల్ అమెరికాలో ఉండే తమిళియన్, వయస్సు 25 డేర్ ఆండ్ డాషింగ్,హ్యాండ్సమ్ కాలేజీ ఫుట్బాల్ టీం కెప్టెన్.అందరి చూపులు రాహుల్ పైనే ,రాహుల్ బరిలోకి దిగితే ఏ టీం అయినా ఒడిపోవలసిందే మరి! రాహుల్ వేసిన గోల్స్ కి ఎదురు టీం చాలా గోరంగా ఓడిపోయింది. ఇక అంతే రాహుల్ ని అందరూ భుజాల మీద ఎత్తుకొని తెగ గ్రౌండ్ అంత సెలెబ్రేట్ చేశారు . రాహుల్ తో ఫ్రెండ్షిప్ చెయ్యడానికి అమ్మాయిలు క్యూ కడతారు.కానీ రాహుల్ కి మాత్రం అమెరికా అమ్మాయిల్లాన్నా, వారి అలవాట్లు అన్నా అస్సలు ఇష్టం ఉండదు. రాహుల్ నాన్న ఒక పెద్ద బిజినెస్ మాన్.తల్లి సోషల్ సర్వీస్ చేస్తూ ఉంటుంది. తల్లి ,తండ్రులు ఇద్దరు చాలా బిజీ గ ఉండటం వల్ల ,రాహుల్ చాలా ఒంటరి తనం ఫేస్ చేసాడు అనే చెప్పాలి. ఎంతో ఆస్థి ఉన్న సంతోషం తనకు లేదు. ఎప్పుడు ఒంటరితనం తనను వెంటాడటం

రాహుల్ ని చాలా రూఢుగా ఉండేలా చేసింది. మనసు మంచిదే అయినా తాను పెరిగిన వాతావరణం తనని ఆలా మార్చింది అనే చెప్పాలి.ఏ భాధను బయటకు చూపడు రాహుల్.ఇక రాహుల్ ఫ్రెండ్స్ విషయానికి వస్తే "రాహుల్,మురళి, స్వప్న ,ప్రజ్ఞ వీళ్లంతా మంచి ఫ్రెండ్స్ . రాహుల్ కి అమెరికా అమ్మాయిలు నచ్చక పోయిన స్వప్న,ప్రజ్ఞ తో మంచి స్నేహం అయితే కొనసాగించాడు అనే చెప్పాలి. ప్రజ్ఞ చాలా మంచి అమ్మాయి,తన సింప్లిసిటీ రాహుల్ కి చాలా నచ్చుతుంది. అందుకే తనతో క్లోజ్ గానే ఉంటాడు రాహుల్.రాహుల్ ఫ్రెండ్స్ అందరూ తెలుగు వారు. రాహుల్ కి తెలుగు రాదు.తనకి తెలుగు నేర్చుకోవలసిన అవసరం కూడా రాలేదు.ఎందుకంటే అక్కడ అందరూ ఇంగ్లీష్ లోనే మాట్లాడుతారు కదా.?

అది క్లాస్ రూమ్ , ప్రొఫెసర్ విల్లియమ్స్ వచ్చి ఏదో క్లాస్ తీస్తూ ఉన్నాడు. రాహుల్ కి చదువు మీద అంత ఇంటరెస్ట్ లేదు. వాళ్ళ ఫ్రెండ్స్ లో కొంచెం బాగా చదివేవారు స్వప్న ,ప్రజ్ఞ మాత్రమే. క్లాస్ మొత్తం సైలెంట్ గా ఉంది. అందరూ ఇంటరెస్టింగ్ గా నోట్స్ , తమ సిస్టం లో టైపు చేసుకుంటున్నారు. రాహుల్ కి అయితే క్లాస్ చాలా బోరింగ్ అనిపిస్తుంది. చివరిలో ప్రొఫెసర్ విల్లియమ్స్ ఏదో ప్రాజెక్ట్ అయితే ఇచ్చారు . రాహుల్ అండ్ ఫ్రెండ్స్ టీం వర్క్ చేసి ప్రాజెక్ట్ కంప్లీట్ చెయ్యాలి అనుకుంటారు . కాబట్టి ప్రాజెక్ట్ కోసం నోట్స్ ప్రిపేర్ చెసుకుంటూ టైం

అయిపోతుంది.ఇక అందరి ఇల్లు ఇండియన్ కమ్యూనిటీలోనే ఉన్నాయి, కాబట్టి కొంచెం దగ్గరగానే ఉంటాయి. రాహుల్ ఎప్పుడు ఫ్రెండ్స్ ని తన కార్ లోనే డ్రాప్ చేసే వాడు. ఆలా ఒక్కొక్కరిని ఇంటి దగ్గర డ్రాప్ చేస్తే , చివరిగా ప్రజ్ఞ ఇల్లు నెక్స్ట్ స్ట్రీట్ లో రాహుల్ ఇల్లు ఉంది. రాహుల్ ప్రజ్ఞ ఇంటి ముందు కారు ఆపుతాడు. "బాయ్ రాహుల్" అని ప్రజ్ఞ రాహుల్ కి ఒక ఫ్రెండ్లీ హాగ్ ఇచ్చి కార్ నుండి బయటికి దిగుతుంది. అంతలోనే హాసిని డోర్ ఓపెన్ చేస్తుంది. లంగా ఓణిలో,హాసినిని చూస్తాడు రాహుల్. ఎంతో విచిత్రంగా అనిపిస్తుంది అతనికి, హాసిని ఎంతో అందంగా ఉంటుంది. పొడవైన జడ.చక్కని ముఖం .హాసిని అందాలకి ఎవరైనా పడిపోవలసిందే.రాహుల్ హాసినిని చూస్తాడు . "ఏంటి ఇలాంటి డ్రెస్ లో ఉంది ?"అని మనసులో అనుకుంటాడు. అయినా రాహుల్ కి అమ్మాయిలంటే అంత మోజు లేదు అనే చెప్పాలి. కానీ హాసిని మాత్రం కొంచెం ఆకర్షించింది .అయినా రాహుల్ చూపు పక్కకి తిప్పి, "బాయ్ ప్రజ్ఞ!" అని చెప్పి వెళ్ళిపోతాడు.

మరుసటి రోజు కాలేజీ లో అందరూ టెన్షన్ గా ఉంటారు. అందరూ సగం సగమే ప్రాజెక్ట్ కంప్లీట్ చేశారు. అప్పుడే ప్రజ్ఞ కాలేజీ కి వస్తుంది. హే హాయ్ అంటూ వాళ్ళని పలకరిస్తుంది. ఏంటి ప్రాజెక్ట్ కంప్లీట్ అయ్యిందా అని ఇంగ్లీష్ లోఅడుగుతుంది. లేదు, మరి నీది అని ఫ్రెండ్స్ అందరూ అడుగుతారు . హా కంప్లీట్ అయ్యింది

అంటుంది ప్రజ్ఞ .అందరూ ఏంటి మేము నైట్ అంత కూర్చున్నా సగమే కంప్లీట్ అయ్యింది కానీ నువ్వు ఎలా కంప్లీట్ చేసావు అంటారు ఫ్రెండ్స్. "నాకు మా చెల్లి హాసిని చేసి ఇచ్చింది" అంటుంది ప్రజ్ఞ . అదేంటి నువ్వు ఒక్కటే కూతురివి కదా? చెల్లి అంటున్నావు ఏంటి? అని అడుగుతారు అందరూ.హ మా పెదనాన్న వారి కూతురు పేరు హాసిని అంటుంది ప్రజ్ఞ. హాసిని అంటే ఆ రోజు లంగా ఓణిలో ఉందే ఆ అమ్మాయా? అని అడుగుతాడు రాహుల్." హ తనే చాలా మంచి అమ్మాయి," అని హాసిని గతమంతా చెప్పుకు వచ్చింది ప్రజ్ఞ. హాసిని గతం విన్నాక ప్రజ్ఞ ఫ్రండ్స్ అందరికి హాసిని పై ఒక మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. హాసినిని ఒక సారి కలవాలి అని అందరూ అనుకుంటారు.ప్రజ్ఞ కూడా సరే అంటుంది. రాహుల్ కి మాత్రం హాసిని కి జరిగిన విషయం తెలుసుకొని చాలా భాధ వేస్తుంది. ఒంటరితనం అంటే ఏంటో రాహుల్ కి బాగా తెలుసు .హాసిని ఎంత బాధపడి ఉంటుందో అని రాహుల్ ఆలోచించాడు. అందుకే హాసినితో స్నేహం చెయ్యాలీ అనుకుంటాడు రాహుల్.

ఇక సాయంత్రం క్లాస్ అవగానే అందరు తమ తమ ఇంటికి బయలు దేరుతారు . రాహుల్ ,ప్రజ్ఞను తన ఇంటిలో డ్రాప్ చేస్తాను అంటాడు. సరే అంటుంది ప్రజ్ఞ . ఇక ఇద్దరు కారులో బయలుదేరుతారు . రాహుల్ ప్రజ్ఞ ఇంటి ముందు కార్ ఆపుతాడు. అప్పుడే నీలిమ డోర్ ఓపెన్ చేస్తుంది. రాహుల్ కి ఎందుకో నిరాశ ఎదురవుతుంది. హాసినిని చూడాలి అనుకుంటాడు రాహుల్. కానీ నీలిమ వచ్చింది."హాయ్ రాహుల్

come on  come inside “అంటుంది నీలిమ.” No Aunty next time” అంటాడు రాహుల్. ఇక నేరుగా ఇంటికి వెళ్లి పోతాడు.కానీ ఏదో  నిరాశ “తను ఎందుకు బయటికి రాలేదు.? లోపలే ఉందా ? లేదా బయటికి వెళ్లి ఉంటుందా?అరెనేనెందుకు తన గురించి ఇంతగా ఆలోచిస్తున్నాను ?“అని అనుకుంటాడు రాహుల్.ఆలా టీవీ చూసుకుంటూ టైం పాస్ చేస్తాడు రాహుల్.

ఇక అది వీకెండ్ ప్రజ్ఞ హాసినితో ఇలా మాట్లాడుతూ “హాసిని నువ్వు ఇంట్లోనే ఉంటావు కదా! ఆలా సరదాగా బయటికి వెళ్ళొద్దామ్ వస్తావా? అని అడుగుతుంది ప్రజ్ఞ ..నేనా నాకు ఇక్కడ మనుషులు, వారి అలవాట్లు అన్ని కొత్త కదా నేనెందుకులే నువ్వు వెళ్లి రా అంటుంది హాసిని . “అరేయ్ హాసిని వీకెండ్ కదా మా ఫ్రెండ్స్ తో బయటికి వెళ్తున్నాను .మా ఫ్రెండ్స్ కూడా నిన్ను కలవాలి అంటున్నారు. వారికీ నీ గురించి చెప్పాను.మా ఫ్రెండ్స్ చాలా మంచి వారు నువ్వు భయపడకు. నేను నీ ప్రక్కనే ఉంటాను కదా” అంటుంది ప్రజ్ఞ . హాసినికి భయం వేస్తుంది.” మీ ఫ్రెండ్స్ ! అందరూ ఇంగ్లీష్ లో మాట్లాడుతారు, నాకు అంతగా రాదూ కదా నేను రాను “అంటుంది హాసిని. “హాసిని, మా ఫ్రెండ్స్ అందరూ తెలుగు వాళ్ళే.ఏం భయం లేదు,వారికి నీ గురించి  అంతా తెలుసు. సో డోంట్ వర్రీ పద; నిన్ను రెడీ చేస్తాను” అంటుంది ప్రజ్ఞ . ఇక ఏమి చెయ్యలేక ఒప్పుకుంటుంది హాసిని.

కానీ హాసిని దగ్గర మోడరన్ డ్రెస్సులు ఉండవు, అన్ని లంగా ఓణీలు ఉంటాయి. ప్రజ్ఞ తన డ్రెస్ హాసినికి ఇస్తుంది. హాసిని కి ఆ మోడరన్ డ్రెస్సులు కొత్త, ఏదోలా వేసుకుంటుంది.ఇక ప్రజ్ఞ హాసిని జడ విప్పి హెయిర్ స్ట్రెయిట్ చేస్తుంది ప్రజ్ఞ. అంతా రెడీ అయ్యాక హాసిని అద్దం ముందు తనను చూసుకొని ఆశ్చర్యపోతుంది. ప్రజ్ఞ" wow!! హాసిని, చూడు ఎంత బాగున్నావో. ఇప్పుడు నువ్వు పల్లెటూరు నుండి వచ్చావు అంటే ఎవరు నమ్ముతారో చెప్పు" అని అంటుంది ప్రజ్ఞ . ఇక ఇద్దరు రెడీ అయ్యి బయటికి వస్తారు. రాహుల్, అందరూ వారి కోసం వెయిట్ చేస్తూ ఉంటారు.రాహుల్ ఎవరితోనో ఫోన్ మాట్లాడుతూ డోర్ వైపు చూస్తాడు. హాసిని మోడరన్ డ్రెస్ లో; అలాగే చూస్తూ కాల్ మాట్లాడటం మరచి పోతాడు రాహుల్. "ఎంత అందంగా ఉంది, నేను లంగా ఓణిలో చూసింది ఆమెనేనా?హాసినిలో ఏదో తెలియని ప్రత్యేకత ఉంది "అని అనుకుంటాడు రాహుల్.ఇక ప్రజ్ఞ ,హాసిని ఇద్దరు కార్ దగ్గరకు వస్తారు ."హే హాయ్ హాసిని, "అంటూ చెయ్యి ఇస్తాడు రాహుల్. హాసిని నమస్కారం చేస్తుంది. ప్రజ్ఞ నవ్వుతూ "రాహుల్,తనకి ఇలాంటివి అలవాటు లేవు "అంటుంది. ఇక హాసినిని తన ఫ్రెండ్స్ అందరికి పరిచయం చేస్తుంది ప్రజ్ఞ.ఇక అందరూ కారులో కూర్చుంటారు .హాసిని వెనుక సీట్ లో కూర్చుంటుంది. కార్ అద్దం సరిచేస్తూ, హాసిని కళ్ళని చూస్తాడు రాహుల్.ఆ కళ్ళలో ఒంటరితనం, అమాయకపు చూపు, రాహుల్ ని ఎంతగానో ఆకర్షిస్తుంది .హాసిని నుండి చూపు తిప్పలేక పోతాడు రాహుల్. అయినా ఫ్రెండ్స్

అందరూ ఉన్నారు అని మరలా నార్మల్ అవుతాడు రాహుల్.

ఇక హాసినికి ఆ రోజంతా ఎంతో సరదాగా అనిపిస్తుంది. ఎంత భయం తో ఇంటి నుండి బయటికి వచ్చిందో, ఆ భయం అంతా పోయింది."ప్రజ్ఞ ఫ్రెండ్స్ అందరూ ఎంత మంచి వారు" అనుకుంటుంది హాసిని.అందులో రాహుల్ ని చూసి ,ఎందుకో తనతో మాట్లాడటాన్ని కి బిడియ పడింది హాసిని . రాహుల్ కి తెలుగు రాదూ. హాసినితో ఇక ఎలా మాట్లాడుతాడు. అందుకే అందరూ హాసినితో మాట్లాడుతూ ఉన్న తాను మాత్రం మౌనంగానే ఉండిపోయాడు రాహుల్.ఇక ఫ్రెండ్స్ అందరూ ఒక పార్క్ దగ్గరకు వస్తారు. అక్కడ బోటింగ్ ఉంటుంది .అందరూ బోటింగ్ కి వెళ్ళాలి అనుకుంటారు . అందరూ బోట్ ఎక్కుతారు .హాసినికి నీళ్లంటే భయం తాను రాను అంటుంది . అందుకు ప్రజ్ఞ "నువ్వు ఇక్కడే వెయిట్ చెయ్యి హాసిని ,మేము ఒక 10 మినిట్స్ లో వచేస్తాము" అంటుంది .రాహుల్ ఎవరితోనో ఫోన్ లో మాట్లాడుతూ బోట్ మిస్ అవుతాడు. హాసిని ,రాహుల్ ఇద్దరు మిగిలి ఉన్నారు . రాహుల్ కి ఏం మాట్లాడాలో తెలియదు . తెలుగు రాదూ. హాసిని రాహుల్ ని చూసి ముందే భయపడుతుంది.ఇక ఏమి మాట్లాడుతుంది. రాహుల్ పక్కనే ఒక బెంచ్ లో కూర్చుంటాడు, హాసిని రమ్మని కనుసైగ చేస్తాడు,హాసిని కూడా వచ్చి కూర్చుంటుంది. ఇక మొత్తం మౌనం .తనతో మాట్లాడాలని ఉన్నా ఏమి మాట్లాడలేక ఉండిపోయాడు రాహుల్.అయినా

హాసిని పక్కన కూర్చోవటంలోనే ఏదో ఒక మంచి అనుభూతి అతనికి .ఇక అంతలోనే బోట్ వచ్చేస్తుంది . ఫ్రెండ్స్ అందరూ వచ్చేస్తారు, సో నెక్స్ట

ఎక్కడికి వెళదాం అని అనుకుంటారు. పక్కనే ఒక మంచి ఇండియన్ రెస్టారెంట్ ఉంది. అక్కడికి వెళదాం అని అంటాడు రోహిత్. ఇక అందరూ ఫ్రెండ్స్ రెస్టారెంట్ కి వెళ్తారు. చాలా రోజుల తర్వాత ఇండియన్ ఫుడ్ తింటున్నాం చాలా బాగుంది అని అనుకుంటారు. అప్పుడే ప్రజ్ఞ" అవును మా హాసిని కూడా చాలా రోజుల నుండి ఈ అమెరికన్ ఫుడ్ నచ్చక సరిగ్గా తినడం లేదు తనకి ఈ రోజు నిజంగానే మంచి పార్టీ "అంటుంది. ఇక ఆ రోజంతా ఎంతో సరదాగా గడిచిపోయింది..

# CHAPTER 4
# రాహుల్ హాసినిని ప్రేమిస్తున్నాడా?

చాప్టర్ 3

ఆ రోజు రాత్రి అంతా రాహుల్ కి అస్సలు నిద్ర పట్టదు .హాసిని గురించిన ఆలోచనలే వస్తూ ఉంటాయి. తను అందరిలో చాలా ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఎందుకు నాకు ఇలాంటి ఆలోచనలు వస్తున్నాయి అనుకుంటాడు రాహుల్.అందులోనూ తను అమాయకురాలు , ఆ అమాయకత్వమే నన్ను తనకి దగ్గర చేస్తుంది. హాసిని నాకు నచ్చింది. ఇది ఫ్రెండ్షిప్ లేదా ప్రేమ నాకే తెలియడం లేదు అనుకుంటాడు రాహుల్.తనతో ఎలాగైనా స్నేహం చెయ్యాలి , కానీ నాకు తెలుగు రాదూ ఎలా? అని ఆలోచిస్తూ ఉంటే, నేనే ఎందుకు తెలుగు నేర్చుకో కూడదు అని అనిపిస్తుంది రాహుల్ కి. హాసిని కోసం తెలుగు నేర్చుకోవటం స్టార్ట్ చేస్తాడు రాహుల్. కంప్యూటర్ ముందు కుస్తీ పడతాడు. ఎలాగో ఆలా రెండు వారాలకు కొంచెం మాట్లాడే తెలుగు అయితే నేర్చుకుంటాడు.ఆలా ఒక రోజు ఫ్రెండ్స్ ని డ్రాప్ చేస్తున్న సమయంలో ప్రజ్ఞ ఇంటి ముందు కారు ఆపుతాడు రాహుల్. మరల నీలిమ డోర్ ఓపెన్ చేస్తుంది.రాహుల్ కి మళ్ళీ నిరాశే ఎదురయింది.

"అబ్బా ! హాసిని బయటికి రాదేంటి" అనుకుంటాడు రాహుల్. అంతలోనే నీలిమ ,ప్రజ్ఞ ఇద్దరు రాహుల్ ని లోపలికీ రమ్మని పిలుస్తారు. రాహుల్ కి హ్యాపీ. కనీసం హాసినిని ఇంటిలోనైనా చూడొచ్చు అని , "హ ఆంటీ , కార్ పార్క్ చేసి వస్తాను "అంటాడు రాహుల్. ఇక రాహుల్ లోపలికి వస్తాడు . హాసిని కోసం తన్న కళ్ళు వెతుకుతూ ఉన్నాయి. అంతలోనే హాసిని కిచెన్ నుండి బయటికి వస్తుంది. రాహుల్ ని చూస్తుంది హాసిని. హాసిని ని చూడగానే రాహుల్ ముఖం లో సంతోషం వస్తుంది. నీలిమ , హాసిని నువ్వు వెళ్లి కాఫీ తీసుకు రా అని హాసినికి చెబుతుంది. నవీన్ ,ప్రజ్ఞ హాసినితో ఎంతో ప్రేమగా ఉన్నా, నీలిమ మాత్రం హాసిని ని ఒక పని మనిషి లాగానే చూస్తుంది. హాసిని వెంటనే కిచెన్ లోకి వెళ్లి ఇండియన్ స్టైల్ లో ఒక మంచి కాఫీ ని చేసుకొని వస్తుంది. రాహుల్ ముందుకు వచ్చి, కాఫీ తీసుకోండి అంటుంది హాసిని. రాహుల్ వెంటనే ఆ కాఫీ తీసుకుంటాడు.కాఫీ టేస్ట్ చేస్తాడు రాహుల్." కాఫీ చాలా బాగుంది హాసిని "అని తెలుగులో అంటాడు రాహుల్. హాసిని ఏమి చెప్పకుండా లోపలి వెళ్లి పోతుంది. ప్రజ్ఞ ," రాహుల్ నువ్వు తెలుగు మాట్లాడుతున్నావా? "అని అడుగుతుంది. నీలిమ కూడా అలాగే అడుగుతుంది."హ ఆంటీ , ఇప్పుడిప్పుడే నేర్చుకుంటున్నాను" అంటాడు రాహుల్. నేర్చుకోవడం ఏంటి రాహుల్ ఇప్పుడు నీకు ఇంత అవసరం ఏమి వచ్చింది?అని అడుగుతుంది నీలిమ. అదేమి లేదు ఆంటీ ఫ్రెండ్స్ అందరు తెలుగు వారే కదా అందుకే కొంచెం ట్రై చేస్తున్నాను అంటాడు రాహుల్.

ఇక రాహుల్ ప్రజ్ఞ వారి ఇంటి నుండి బయటికి వస్తాడు. హాసినిని చూసిన ఆనందం ఇంకా తగ్గలేదు రాహుల్ కి. అందులోనూ పెళ్లి చూపులలో ఇచ్చినట్టు కాఫీ కూడా తాగాడు మరి. ఇంకేం హాసిని చేతి రుచిని కూడా తెలుసుకున్నాడు , రోజు రోజు కి హాసిని పైన ప్రేమ పెరుగుతూ ఉంది కానీ తగ్గటం లేదు రాహుల్ కి.

ఇక మరుసటి రోజు ఆదివారం , కిచెన్ లోకి హడావిడిగా వస్తుంది నీలిమ. మా ఫ్రెండ్స్ ఈ రోజు ఇంటికి వస్తున్నారు, ఏదైనా స్వీట్ చెయ్యాలి అని హాసినికి ఆర్డర్ చేస్తుంది నీలిమ. షెల్ఫ్ ఓపెన్ చేసి షుగర్ ని చూస్తుంది. అరేయ్ షుగర్ అయిపోయింది, ఇప్పుడెలా అని అనుకుంటుంది నీలిమ. హాసిని ని పిలచి నువ్వు షాప్ కి వెళ్లి షుగర్ తీసుకొని రా అంటుంది. హాసిని ఈ ఊరు నాకు క్రొత్త ఇక్కడ షాపులు ఎక్కడ ఉంటాయో నాకు తెలియదు అంటుంది." నిన్ను ఊరికే ఈ ఇంట్లో పెట్టుకోవాలా,ఈ ఇంట్లో ఉండాలి అంటే అన్ని పనులు చెయ్యాలి, షుగర్ నువ్వే తీసుకురావాలి "అంటుంది నీలిమ. నీలిమ మాటలు భాధ కలిగించిన ఏమి చేయలేని పరిస్థితి హాసినిది . షాపులు దగ్గర్లో ఎక్కడ ఉన్నాయి అని అడుగుతుంది హాసిని .పక్క స్ట్రీట్ లోనే సూపర్

మార్కెట్ ఉంది వెళ్లి తీసుకురా , అంటుంది నీలిమ.హాసిని ఎంతో భయం తో బయటికి వస్తుంది.షాప్ కి దగ్గరలోనే రాహుల్ ఇల్లు కూడా ఉంది. రాహుల్ తన రూమ్ లో నుండి హాసిని వెళ్లడం చూస్తాడు. తనకి తెలియకుండా కొన్ని ఫొటోస్ తీస్తాడు. వెంటనే బయటికి వచ్చి చూస్తాడు. హాసిని సూపర్ మార్కెట్ ముందు నిలబడి ఉంటుంది. హాసిని వెనుక నుండి నిలబడి హాసినిని పిలుస్తాడు. హాసిని ఉలిక్కి పడి వెనుకకు తిరిగి చూస్తుంది." హే భయపడకు !నేను రాహుల్, మనం ఇంతకు ముందు కూడా కలిసాం గుర్తు ఉందా?" అని అడుగుతాడు రాహుల్. "హ నాకు తెలుసు మీరు ప్రజ్ఞ ఫ్రెండ్ కదా?"అంటుంది హాసిని. నువ్వేంటి ఇక్కడ అని అడుగుతాడు రాహుల్.ఇంట్లో షుగర్ అయిపోయింది,తీసురమ్మని పిన్ని చెప్పింది అంటుంది హాసిని. "అవునా ! సరే పద నేను నీకు సహాయం చేస్తాను" అంటాడు రాహుల్. ఇక ఇద్దరు కలిసి షుగర్ ని వెతకడం ప్రారంభిస్తారు. చివర షెల్ఫ్ లో ఉంటుంది షుగర్. "హమ్మయ్య దొరికింది రా బాబు" అంటుంది హాసిని . హాసిని మాటలు రాహుల్ కి నవ్వు వస్తుంది . ఏంటి నవ్వుతున్నావ్ అంటుంది హాసిని. ఏమి లేదు నీ తెలుగు చాల బాగుంది. నాకు నేర్పిస్తావా అంటాడు రాహుల్. హ తప్పకుండ అంటుంది హాసిని. ఇద్దరు మాట్లాడు కుంటూ షాప్ నుండి బయటికి వస్తారు. మీకు తెలుగు రాదని మా ప్రజ్ఞ చెప్పింది అంటుంది హాసిని. అవును ఇప్పుడిప్పుడే ఆలా నేర్చుకుంటున్నాను అంటాడు రాహుల్. పర్వాలేదు బాగానే మాట్లాడుతున్నారు అంటుంది హాసిని. "ఏదో మీ దయ అంటాడు రాహుల్.నేను తమిళియన్ ,మా సొంత ఊరు

చెన్నై. కానీ నేను చిన్నప్పటి నుండి ఇక్కడే ఉంటున్నాం" అంటాడు రాహుల్. "ఇండియాకి ఎప్పుడు రాలేదా?" అని అడుగుతుంది హాసిని .లేదు ఎప్పుడు చూడలేదు ,ఆ అవసరం రాలేదు అంటాడు రాహుల్.ఇలా వారు మాట్లాడుకుంటూ హాసిని ఇంటి దగ్గరికి వస్తారు. థాంక్స్ రాహుల్ అంటుంది హాసిని. హే హాసిని థాంక్స్ ఎందుకు మనం ఇప్పుడు ఫ్రెండ్స్ అంటాడు రాహుల్.ఇది అంత నీలిమ కిటికీ నుండి చూస్తుంది. హాసిని రాహుల్ కి బాయ్ చెప్పి లోపలి కి వస్తుంది. నీలిమ డోర్ దగ్గరకు వస్తుంది, ఏంటి రాహుల్ వచ్చాడు అని అడుగుతుంది నీలిమ. హాసిని జరిగిన విషయం చెబుతుంది. సరే నువ్వు లోపలి వెళ్ళు అని చెబుతుంది నీలిమ.

హాసినితో మాట్లాడటం రాహుల్ కి ఎంతో సంతోషం అవుతుంది. నవ్వుకుంటూ డోర్ తీస్తాడు రాహుల్. రాహుల్ తల్లి ప్రియా డోర్ ఓపెన్ చేస్తుంది. మామ్ మీరేంటి ఈ టైములో అంటాడు రాహుల్. ఏంటి రాహుల్ ఆలా అడుగుతూ ఉన్నావ్,డాడీ కూడా ఇంట్లోనే ఉన్నారు పద లోపలికి అని తమిళ్ లో అంటుంది ప్రియా. లోపలి కి వచ్చి తండ్రి సెల్వం ని చూస్తాడు రాహుల్.డాడ్ మీరు ఇక్కడ ? చాలా రోజులు అయ్యింది డాడ్ మిమ్మల్ని చూసి అంటాడు రాహుల్. అందుకు సెల్వం "రాహుల్ మా బిజీ లైఫ్ వలన నీతో టైం గడపలేకపోతున్నాం.నీకు తెలుసు కదా మేము ఎంత బిజీ గా ఉంటామో? . కానీ ఇకపై నీ కోసం కూడా మా టైం కేటాయించాలి

అనుకుంటున్నాం. ఇక మీదట రోజు మనం కలిసే డిన్నర్ చేస్తున్నాం" అంటాడు తండ్రి సెల్వం తమిళంలో .థాంక్యు డాడ్ అంటాడు రాహుల్.హాసినితో మాట్లాడిన తర్వాతే ఇవ్వన్నీ నాకు జరుగుతూ ఉన్నాయి. థాంక్స్ హాసిని అని తన మనసులో అనుకుంటాడు రాహుల్.

హాసిని,ప్రజ్ఞ వారి పడక గదిలో లో పడుకొని ఉంటారు ,హాసిని ఉదయం రాహుల్ ని కలసిన విషయం ప్రజ్ఞకు చెబుతుంది. ప్రజ్ఞకు డౌట్ వస్తుంది, అయినా రాహుల్ కి తెలుగు నేర్చుకోవలసిన అవసరం ఏమి వచ్చింది.ఇన్నేళ్ళుగా ఫ్రెండ్స్ అందరు తెలుగు వారైనా ఎప్పుడు ట్రై చెయ్యలేదు అని అనుకుంటుంది ప్రజ్ఞ. అయినా రాహుల్ తెలుగు నేర్చుకోవటం మంచిదే కదా? అప్పుడు రాహుల్ ఇంకా మా ఫామిలీ కి దగ్గరవుతాడు అనుకుంటుంది ప్రజ్ఞ. అయినా ప్రజ్ఞ రాహుల్ ని చాలా రోజుల నుండి ప్రేమిస్తుంది. కానీ ఈ విషయం రాహుల్ కి చెప్పాలంటే భయం అయినా రాహుల్ ఎంత మంది అమ్మాయిలు ఉన్న తనతోనే క్లోజ్ గా మూవ్ అవడం ప్రేమే అని అనుకుంటుంది ప్రజ్ఞ. అయినా రాహుల్ కి చెబితే ఏమంటాడో అని భయం.అందుకే ఎన్నో సార్లు రాహుల్ కి చెప్పాలని ట్రై చేసిన , చెప్పలేకపోయింది ప్రజ్ఞ.కానీ రాహుల్ ఇప్పుడు తెలుగు నేర్చుకోవటం తన కోసమే అనుకుంటుంది ప్రజ్ఞ. అందుకే రాహుల్ కి ఎలాగైనా ప్రపోజ్ చెయ్యాలి. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది అని ఆలోచిస్తూ ఉంటె

వీకెండ్ లో మూవీ ప్లాన్ చెయ్యాలి అని అనుకుంటుంది. మూవీ చూస్తూ మంచి టైం దొరికితే అక్కడే ప్రపోజ్ ఛేద్దాం అని అనుకుంటుంది ప్రజ్ఞ.ఈ ఆలోచనలతోనే నిద్ర పోతుంది ప్రజ్ఞ.

ఇక హాసిని కూడా మెల్లగా నిద్రలోకి జారుకుంటుంది.అంతలో అదే కల "ఒక్క పెద్ధ పూలతోట.చుట్టూ రోజా పువ్వులు, అంతలోనే ఎవరో హాసిని హాసిని అంటూ పిలుస్తున్నారు. ఆ స్వరం విన గానే పరుగులు తీసింది హాసిని. చూస్తే ఆ వ్యక్తి వెనుకకి తిరిగి కూర్చొని ఉన్నాడు.హాసిని ఎవరా అని చూసేలోపే అలారం గంట మోగుతుంది. నిద్ర నుండి లేచి టైం చూస్తుంది హాసిని. అప్పుడే ఏడు గంటలు అయ్యిందా? అయినా ఆ కల ఎంత బాగుందో అనుకుంటుంది హాసిని.

# CHAPTER 5
# హాసిని లో చిగురించిన ప్రేమ !

చా ప్టర్ 4

ఇక అది వీకెండ్ ,ప్రజ్ఞ తను అనుకున్నట్టుగానే మూవీ ప్లాన్ చేస్తుంది.తన ఫ్రెండ్స్ తో మూవీ కి వెళ్లి అక్కడ టైం దొరికితే రాహుల్ కి ప్రపోజ్ చెయ్యాలి అనేదే తన ప్లాన్. ఫ్రెండ్స్ అందరిని కాన్ఫరెన్స్ కాల్ లో పెడుతుంది. మూవీ కి వెళ్లి చాలా రోజులు అవుతుంది. ఈ రోజు ప్లాన్ చేద్దామా ? అని అడుగుతుంది ప్రజ్ఞ. ఫ్రెండ్స్ అందరూ ఓకే అంటారు. రాహుల్ కి రావడం ఇష్టం ఉండదు.రాహుల్ నేను రాను అని చెప్పాలనుకుంటాడు .కానీ అంతలోనే స్నేహ నీతో పాటు హాసిని కూడా వస్తుందా ? అని అడుగుతుంది. రాహుల్ , ప్రజ్ఞ ఆన్సర్ కోసం వెయిట్ చేస్తూ ఉంటాడు. ప్రజ్ఞ "హ అవును హాసిని నేను ఇద్దరము వస్తున్నాము "అని అంటుంది.అంతలో ప్రజ్ఞ "సరే , అయితే నేను

మన అందరికి టికెట్స్ బుక్ చేస్తాను . రాహుల్ ,నువ్వు తప్పకుండ రావాలి, అని ప్రత్యేకంగా చెబుతుంది ప్రజ్ఞ. హాసిని వస్తుండటంతో సంతోషంగా ఓకే చెబుతాడు రాహుల్.

ఇక రాహుల్ మూవీ కి రెడీ అవడం స్టార్ట్ చేస్తాడు.  ఉన్న అన్ని బట్టలు ట్రై చేస్తాడు, ఎలా వెళ్ళితే హాసిని కి నచ్చుతుంది అని తన మనసులో అనుకుంటాడు రాహుల్. అరేయ్ నేను ఎందుకు ఇలా ఉన్నాను, సింపుల్ గానే వెళదాం అనుకుంటాడు రాహుల్. మంచి బ్లూ షర్ట్ వేసుకొని రెడీ అవుతాడు రాహుల్. అందరికంటే ముందే థియేటర్ దగ్గరికి వెళ్ళిపోతాడు రాహుల్. తర్వాత అందరూ ఫ్రెండ్స్ వస్తారు.ఇంకా ప్రజ్ఞ, హాసిని అక్కడికి వచ్చి ఉండరు.ప్రజ్ఞ , రాహుల్ కి ప్రపోజ్ చెయ్యడానికీ తన దగ్గర ఉన్న ది బెస్ట్ డ్రెస్ ని సెలెక్ట్ చేస్తుంది.బాగా రెడీ అయ్యి , హాసిని దగ్గరకు వస్తుంది. చూస్తే, హాసిని పడుకొని ఉంటుంది. “అరే! ఏమైంది హాసిని, ఏంటి ఇంకా రెడీ అవలేదు?” అని అడుగుతుంది ప్రజ్ఞ. హాసిని కి ఫుల్ గా ఫీవర్ ఉంటుంది. లేదు ప్రజ్ఞ ఈ రోజు నేను రాలేను, నాకు చాలా బాడీ పైన్స్ ఉన్నాయి అని అంటుంది హాసిని. ప్రజ్ఞ హాసిని తల మీద చెయ్యి పెట్టి చూస్తుంది,ఏంటి ఇంత వేడిగా ఉంది.? అయినా సడెన్ గా ఫీవర్ ఎలా వచ్చింది అని అడుగుతుంది ప్రజ్ఞ. హాసిని చేత రాత్రంతా కిచెన్ క్లీనింగ్ చేయించింది నీలిమ. రాత్రంతా మేలుకొని పని చెయ్యడం తో హాసిని కి ఫీవర్ వచ్చింది. కానీ అది ప్రజ్ఞ కు చెప్పదు హాసిని,

ఏమో తెలియదు. బాడీ పైన్స్ వచ్చాయి అంతే అంటుంది హాసిని. సరే హాసిని , నువ్వు రెస్ట్ తీసుకో, ఈ టాబ్లెట్స్ వేసుకో అని చెప్పి వెళ్లి పోతుంది ప్రజ్ఞ .

ఇక సినిమా థియేటర్ దగ్గర ఫ్రెండ్స్ హాసిని, ప్రజ్ఞ కోసం ఎదురు చూస్తూ ఉన్నారు,అప్పుడు ప్రజ్ఞ వస్తుంది. ఏంటి,హాసిని రాలేదా? అని అడుగుతాడు రోహిత్. లేదు రాలేదు ,తనకి కొంచెం ఫీవర్ ఉంది అందుకే రాలేదు అని చెబుతుంది ప్రజ్ఞ. రాహుల్ ఆ మాట విని నిరాశ చెందుతాడు. అసలు వచ్చిందే హాసిని కోసం , తను రాక పోతే ఎలా? అని అనుకుంటాడు రాహుల్. అయినా ఫ్రెండ్స్ అందరూ ఏమనుకుంటారో అని వారితో పాటు మూవీ కి వెళ్లి కూర్చుంటాడు రాహుల్. ప్రజ్ఞ ,రాహుల్ పక్క సీట్ లో కూర్చుంటుంది. ప్రజ్ఞకు మాటలు ఎలా స్టార్ట్ చెయ్యాలో అర్థం కాదు. నెమ్మదిగా ఇలా అంటుంది. " రాహుల్, మూవీ నచ్చిందా? అని అడుగుతుంది. హ , బాగానే ఉంది,కానీ ఎప్పుడు అయిపోతుంది అని అడుగుతాడు రాహుల్. రాహుల్ మనం ఇప్పుడేగా వచ్చింది, ఇంకా ఇంటర్వెల్ కూడా అవలేదు , అప్పుడే వెళ్లాలా? అని అడుగుతుంది ప్రజ్ఞ. అంటే నాకు తలనొప్పిగా ఉంది అని అంటాడు రాహుల్. తనతో మాట్లాడుతున్నాడు కానీ ప్రజ్ఞ వైపు చూడను లేదు. తన మొబైల్ చూసుకుంటూ కూర్చున్నాడు రాహుల్. మొబైల్ లో మొన్న హాసిని సూపర్ మార్కెట్ కి వెళ్లే దారిలో హాసిని ఫొటోస్ తీసినవి చూసుకుంటూ ఉంది పోయాడు. రాహుల్ ప్రవర్తన

ప్రజ్ఞ కు అర్ధం కాదు "ఏంటి , ఇలా చేస్తున్నాడు. ఈ రోజు రాహుల్, మూడ్ బాగాలేనట్టుంది, ఈ రోజు ప్రపోజ్ చేస్తే!, చిరాకుతో నో చెబుతాడు అని అనుకుంటుంది ప్రజ్ఞ. అందుకే ఏమి మాట్లాడకుండా సైలెంట్ గా ఉంటుంది ప్రజ్ఞ . రాహుల్ తన ఫోన్ లో హాసినిని చూసుకుంటూ , ఏమయి ఉంటుంది హాసిని కి , ఎందుకు ఇలా ఫీవర్ వచ్చింది?ఏమైనా తిన్నదో లేదో అని అనుకుంటూ ఉంటాడు. మనిషి అక్కడ ఉన్నాడే కానీ తన మనసు అక్కడ లేదు. రాహుల్ ప్రతి ఆలోచనలో హాసిని నిండిపోయింది. అంతలోనే ఇంటర్వెల్ వస్తుంది. రాహుల్,నాకు తలనొప్పిగా ఉంది అని చెప్పి థియేటర్ నుండి మధ్యలోనే వెళ్లిపోతాడు.ప్రజ్ఞ ప్లాన్ మొత్తం వేస్ట్ అయ్యింది.కానీ ఏమి చెయ్యలేక ఫ్రెండ్స్ తో కలిసి మూవీ చూస్తుంది ప్రజ్ఞ.

ఇక రాహుల్ కార్ డ్రైవ్ చేసుకుంటూ, హాసిని ఇంటి ముందు నిలుపుతాడు. లోపలికి వెళ్లాలా వద్దా? వెళితే ఏమనుకుంటారో అని భయం,అయినా లోపల హాసిని కి బాగోలేదు,హాసినిని ఎలాగైనా చూడాలి అని అనుకొని డోర్ బెల్ కొడుతాడు రాహుల్. హాసిని నెమ్మదిగా వచ్చి డోర్ ఓపెన్ చేస్తుంది. హాసినిని చూడగానే ప్రశ్నల వర్షం కురిపిస్తాడు రాహుల్," ఏమైంది హాసిని? ,ఎందుకు సడెన్గా ఫీవర్ వచ్చింది? ఏమైనా తిన్నావా ? అని గ్యాప్ లేకుండా ప్రశ్నలు అడుగుతాడు రాహుల్.హాసిని " హా, కొంచెం పర్వాలేదు అని అంటుంది. లోపలికి

రండి అని పిలుస్తుంది హాసిని. రాహుల్ లోపలికి వస్తాడు , ఏంటి ఇంట్లో ఎవరు లేరా? అని అడుగుతాడు రాహుల్.ఎవరు లేరు, పిన్ని షాపింగ్ కి వెళ్ళింది, బాబాయి ఆఫీస్ కి వెళ్ళాడు అంటుంది హాసిని. “మీరేంటి ఇక్కడ ? మీ ఫ్రెండ్స్ అందరూ మూవీ ప్లాన్ చేసుకున్నారు కదా ? మీరు వెళ్లలేదా ?” అని అడుగుతుంది హాసిని.లేదు నాకు కొంచెం తలనొప్పిగా ఉంది మధ్యలోనే వచ్చేసాను అంటాడు రాహుల్. అవునా, సరే మీకు కాఫీ చేసి ఇవ్వనా? అని అడుగుతుంది హాసిని. “హాసిని నీకు బాగోలేదు కదా , నువ్వెందుకు కష్టపడుతావు? “అని అంటాడు రాహుల్.పద! కిచెన్ లోకి అని హాసిని ని పిలుస్తాడు రాహుల్.ఏముంది ఇక్కడ ? ఏమైనా తింటావా అని అన్ని గిన్నెలను చూస్తాడు. ఇంట్లో తినడానికి ఏమి ఉండదు. అది చూడగానే రాహుల్ కి అర్ధం అవుతుంది, హాసిని ఎలాంటి పరిస్థితిలో ఆ ఇంట్లో ఉందో. ఇక రాహుల్ ఫ్రిడ్జ్ తెరిచి చూస్తాడు పాలు, బ్రెడ్ ఉంటుంది. హాసిని నువ్వు ఇక్కడ కూర్చో అని ఒక చైర్ తెచ్చి హాసినిని కూర్చో పెడతాడు రాహుల్. హాసిని నీకు కాఫీ , బ్రెడ్ టోస్ట్ చేసి ఇవ్వనా? అని అడుగుతాడు . రాహుల్, నీకు ఎందుకు శ్రమ నేను చేసుకుంటాను అని అంటుంది హాసిని. హాసిని, నీకు బాగోలేదు కదా నేను చేస్తాను.అన్ని ఐటమ్స్ ఎక్కడ ఉన్నాయో నువ్వు చెబుతూ ఉండు అని అంటాడు రాహుల్. అలా హాసిని చెబుతూ ఉంటె కాఫీ, బ్రేడ్ టోస్ట్ చేస్తాడు రాహుల్. రాహుల్ తన కోసం ఇవ్వన్నీ చేస్తుంటే ,హాసిని కి చాల సంతోషంగా అనిపిస్తుంది. తన ఒంటరి తనం తల్లిని దూరం చేసుకొని తను పడుతున్న భాధ అంత ఒక్క క్షణంలో మరచిపోతుంది హాసిని. రాహుల్ వైపు అలా చూస్తూ ఉండిపోతుంది.” రాహుల్ నాకు

చాలా దగ్గర అవుతున్నాడు , తనతో ఉంటె మా అమ్మతో ఉన్నట్టు అనిపిస్తుంది” అని అనుకుంటుంది హాసిని . హాసిని తనను అలా చూస్తూ ఉండటం రాహుల్ గమనిస్తాడు. మీ ఆర్డర్ రెడీ మ్యాడం అని, ప్లేట్ ముందు పెడతాడు రాహుల్. రాహుల్ మ్యాడం ఏంటి అని నవ్వుతుంది హాసిని. ఇక ఇద్దరు కూర్చొని కాఫీ, బ్రెడ్ టోస్ట్ తింటారు.ఆలా తింటూ ఉండగా రాహుల్ గడ్డం కి బ్రెడ్ ముక్క అతుక్కుంటుంది , హాసిని అది చూస్తుంది. ఇక్కడ ఏదో ఉంది అని హాసిని సైగ చేస్తుంది . రాహుల్ ఏంటి అని అడుగుతాడు.హాసినికి ఎలా చెప్పాలో అర్ధం కాదు. తన చేతి తోనే తుడుస్తుంది హాసిని. రాహుల్ , హాసిని ఇద్దరు ఒకరిని ఒకరు ఆలా చూస్తూ ఉండిపోతారు. రాహుల్ కి హాసినిని అలాగే కౌగిలించుకోవాలి అని అనిపిస్తుంది. కానీ హాసిని ఏమనుకుంటుందో అని బిడియం. ఆలా మౌనంగా ఉండిపోతారు ఇద్దరు.సడెన్గా రాహుల్ కి ఏదో మెసేజ్ వస్తుంది.ఆ సౌండ్ కి ఇద్దరు మరల నార్మల్ అయిపోతారు. అప్పుడు హాసిని చాలా థాంక్స్ రాహుల్ అంటుంది. హాసిని కళ్ళలో ఆ ఆనందం చూపుతోనే నవ్వడం అన్ని గమనిస్తాడు రాహుల్. సరే హాసిని నేను వస్తాను , నువ్వు టాబ్లెట్స్ వేసుకొని రెస్ట్ తీసుకో అని చెప్పి వెళ్ళిపోతాడు రాహుల్.

ఇక రాహుల్ , హాసిని ఇంటి నుండి బయటికి వస్తాడు.తనకు తెలియకుండానే రాహుల్ ముఖంలో చిరునవ్వు.ఈ అమ్మాయి నాకు రోజు రోజు కు చాలా దగ్గర అవుతుంది.మా అమ్మ తర్వాత నేను ఇంత చనువుగా ఎవరితోనూ

ఉండలేదు.హాసినితో టైం గడపడం ఒక కలలా ఉంది .నాలో ఉన్న ఒంటరితనం అంత నేను మరచిపోతున్నాను , ఈ ప్రపంచం అంత నాకు ఎందుకు ఇంత కొత్తగా అనిపిస్తుంది? అసలేమైంది నాకు? అని తనలో తాను అనుకుంటూ ఇంటికి వెళ్ళిపోతాడు రాహుల్.

రాహుల్ వెళ్ళిపోగానే, తన బెడ్ రూమ్ లోకి వెళ్తుంది హాసిని. అయినా రాహుల్ నాకోసం ఇవ్వన్నీ ఎందుకు చేస్తున్నాడు.తనతో ఉంటె నా భాధలు నాకు అస్సలు గుర్తుకు రాలేదు.నా కష్టం అంత మరచిపోయాను. రాహుల్ ఎప్పుడు నాతో ఇలాగే ఉంటె ? అని అనుకుంటూ నిద్రలోకి జారుకుంటుంది హాసిని.ఇక హాసిని కి మరల అదే కల వస్తుంది. ఒక పెద్ద పూలతోటలో హాసిని నడుస్తూ ఉండటం , హాసిని పేరును పదే పదే ఎవరో పిలుస్తూ ఉండటం.తను ఆ వ్యక్తి కోసం పరుగులు తీయటం అన్ని అలాగే వస్తాయి హాసినికి. ఆ కలలో హాసిని ఆ వ్యక్తి భుజం మీద చెయ్యి వేసి మీరు ఎవరు అని అడుగుతుంది. అప్పుడు ఆ వ్యక్తి వెనుకకు తిరిగి చూస్తాడు. అతన్ని చూడగానే హాసిని కి ఆశ్చర్యం వేస్తుంది. అది రాహుల్.! రాహుల్ అని అంటూ నిద్ర లేస్తుంది హాసిని .చూస్తే, పక్కనే ప్రజ్ఞ పడుకొని ఉంటుంది. టైం చూస్తుంది హాసిని. నాలుగు గంటలు. ఏంటి ?రాహుల్ నా కలలోకి రావడం ఏంటి, అది కూడా ఎన్నో రోజులుగా నాకు వస్తున్న కలలో నా కోసం ఎదురు చూస్తుంది రాహుల్ లా? అని తనలో తానే ప్రశ్నించుకుంటుంది హాసిని .తనకి ఏమి అర్ధం కాదు రాహుల్, అసలు తను నా గురించి ఏమనుకుంటున్నాడో తెలియకుండా,

నాకు ఇలాంటి ఆలోచనలు రావడం ఏంటి ? అని అనుకుంటుంది హాసిని. మరల పడుకొని నిద్ర పోతుంది హాసిని.

ఇక రాహల్ కి అయితే ఆ రోజు అస్సలు నిద్ర పట్టదు.హాసినితో గడిపిన ఆ క్షణాలు కళ్ళ ముందుకు వస్తున్నాయి. అయినా హాసిని ఎందుకు నన్ను ఆలా చూసింది?. తను ఆలా చూస్తుంటే నా మనస్సులో ఏదో తెలియని పులకింత.అయినా హాసిని ఎందుకు ఇంతలా నా ఆలోచనలో నిండి పోయింది? అని అనుకుంటాడు రాహుల్. టైం చూస్తే నాలుగు గంటలు హాసినికి కాల్ చేసి మాట్లాడాలని ఉంది. కానీ ఎలా? పక్కనే ప్రజ్ఞ కూడా ఉంటుంది ..వద్దు ఈ టైం లో ఇది మంచిది కాదు.అని అనుకొని పడుకుంటాడు రాహుల్ .

# CHAPTER 6
# ప్రజ్ఞ వేసిన ప్లాన్

చాప్టర్ 5

ఇక తెల్లవారుతుంది. రాహుల్ ,లెయ్యి టైం అవుతుంది ,అంటూ ఒక గొంతు వినిపిస్తుంది. రాహుల్ కళ్ళు తెరచి చూస్తాడు.ఎదురుగా హాసిని పచ్చని చీర కట్టుకొని, తలస్నానం చేసిన టవల్ తలకు చుట్టుకొని, మెడలో పసుపుతాడుతో ,కాఫీ కప్ ని పట్టుకొని నిలబడి ఉంటుంది. టైం అవుతుంది రాహుల్, లేచి ఈ కాఫీ తాగు అని అంటుంది హాసిని. హాసిని నువ్వా? అని అడిగి కళ్ళు తెరుస్తాడు రాహుల్. ఏంటి ఇది కలా? హాసిని నా భార్యగా నన్ను నిద్ర లేపుతుంది. ఈ కల నిజమైతే ఎంత బాగుంటుంది అని అనుకుంటాడు రాహుల్.

అంతలోనే రాహుల్ వాళ్ళ అమ్మ ప్రియా వస్తుంది. ఏంటి రాహుల్ ?ఈ రోజు చాలా లేట్ గా లేచావు ? అని అడుగుతుంది. ఏమి లేదు,రాత్రి సరిగ్గా పడుకోలేదు అంటాడు రాహుల్. సరే రాహుల్ నాకు టైం అయ్యింది నువ్వు బ్రేక్ఫాస్ట్

తిను అని చెప్పి వెళ్ళిపోతుంది ప్రియా. ఇక రాహుల్ లేచి రెడీ అయ్యి, బ్రేక్ఫాస్ట్ తింటూ ఉండగా, ప్రజ్ఞ కాల్ చేస్తుంది. రాహుల్ ఫోన్ తీస్తాడు. హాయ్ ప్రజ్ఞ ఏంటి మార్నింగ్ లోనే కాల్ చేసావ్ ? అని అడుగుతాడు రాహుల్. రాహుల్, నాకు ఒక ఫేవర్ చెయ్యాలి నువ్వు అంటుంది ప్రజ్ఞ, ఏంటి చెప్పు అంటాడు రాహుల్ . రాహుల్, నిన్న హాసిని కి బాగోలేదు కదా , అందుకే తగ్గితే, గుడికి వస్తాను అని అనుకుందట నువ్వు మమ్మల్ని తీసుకు వెళ్తావా? అని అడుగుతుంది ప్రజ్ఞ. హాసిని కోసం అయితే నేనెందుకు రాను, అని తన మనసులో అనుకుంటాడు రాహుల్. సరే అని ప్రజ్ఞతో చెబుతాడు రాహుల్. ప్రజ్ఞ హ్యాపీ .అసలు ప్రజ్ఞకు డ్రైవింగ్ వచ్చు, తన కార్లోనే కూడా వెళ్లొచ్చు.కానీ గుడిలో రాహుల్ కి ప్రపోజ్ చేసే ఛాన్స్ ఉంటుంది, ఎలాగైనా ఈ రోజు రాహుల్ కి తనలో ఉండే లవ్ చెప్పాలనుకుంటుంది ప్రజ్ఞ.

రాహుల్, హాసిని కలవడానికి త్వరగా అయితే రెడీ అవుతాడు. ప్రజ్ఞ ,రాహుల్ ని ఇంప్రెస్స్ చెయ్యడానికి, హాసిని దగ్గర ఉండే లంగా ఓని తీసి వేసుకుంటుంది. చాలా అందంగా రెడీ అవుతుంది ప్రజ్ఞ. అద్దంలో తనని చూసుకొని, రాహుల్ కి తప్పకుండ నేను ఈ రోజు ప్రపోజ్ చెయ్యాలి,ఈ ఓణీలో నన్ను చూస్తే తప్పకుండ ఓకే చెబుతాడు అని అనుకుంటుంది ప్రజ్ఞ. ఇక హాసిని కూడా వాళ్ళ అమ్మ చీర కట్టుకుంటుంది.ఇద్దరు రెడీ అయ్యి రాహుల్ కోసం వెయిట్ చేస్తూ ఉంటారు. రాహుల్ కార్ తీసుకొని ప్రజ్ఞ ఇంటి ముందు

నిలుపుతాడు.ఈ సారి హాసిని ఎందుకో రాహుల్ని చూడటానికి చాలా సిగ్గుపడుతుంది.కల ప్రభావం అనుకుంట కానీ రాహుల్ చూపులను ఎలా తప్పించుకోవాలి అనుకుంటుంది హాసిని. రాహుల్ అయితే హాసిని కార్ దగ్గరకు వచ్చేంత వరకు హాసిని వైపు చూస్తూ ఉంటాడు. రాహుల్ హాసినికి షాక్ హ్యాండ్ ఇవ్వాలని ముందుకు వస్తూ ఉంటాడు . అంతలోనే ప్రజ్ఞ మధ్యలోకి వస్తుంది. హాయ్ రాహుల్, అని చెయ్యి ఇస్తుంది ,హాయ్ ప్రజ్ఞ , ఏంటి ఈ రోజు లంగా ఓని లో ,చాలా డిఫరెంట్ గా ఉన్నావ్? అని అడుగుతాడు రాహుల్. బాగున్నానా? అని అడుగుతుంది ప్రజ్ఞ . హ చాలా బాగా ఉన్నావ్ అంటూ హాసిని వైపు చూస్తాడు రాహుల్. హాయ్ హాసిని అంటూ హాసిని కి చెయ్యి ఇస్తాడు రాహుల్. హాసిని కూడా చెయ్యి ఇస్తుంది. ఇద్దరు ఒక క్షణం ఆలా కళ్ళలో కళ్ళు పెట్టి చూసుకుంటారు. ప్రజ్ఞ అది చూసి షాక్ అవుతుంది. ఏంటి హాసిని రాహుల్ కి చెయ్యి ఇస్తుంది. వీరి పరిచయం స్నేహంగా ఎప్పుడు మారింది అని అనుకుంటుంది ప్రజ్ఞ. అయినా ఏమి తెలియనట్టు. సరే వెళ్దామా రాహుల్ అని కార్ ఫ్రంట్ డోర్ ఓపెన్ చేస్తుంది ప్రజ్ఞ. చూస్తే మురళి కూర్చొని ఉంటాడు. హాయ్ ప్రజ్ఞ అంటాడు మురళి. అబ్బా !ఈ మురళి గాడు ఏంటి ఇక్కడ, నేను రాహుల్ పక్కన కూర్చోవాలి అనుకుంటే ? అని తన మనసులో అనుకుంటుంది ప్రజ్ఞ. ఇక మురళి, రాహుల్ ఫ్రంట్ సీట్ లో , హాసిని, ప్రజ్ఞ వెనుక కూర్చొని ఉంటారు. మురళి కార్ డ్రైవ్ చేస్తూ ఉంటాడు. రాహుల్ కార్ మిర్రర్ సరి చేసి వెనుక కూర్చొని ఉన్న హాసిని ని చూస్తూ ఉంటాడు. రాహుల్ చూపులు తనను తాకడం హాసిని కి కొంచెం ఇబ్బందిగా అనిపిస్తుంది.అయినా తను ఏమి తెలియనట్టు

కూర్చొని ఉంటుంది.ఇంతలోనే గుడి వచ్చేస్తుంది. అమెరికాలో గుడి ఎలా ఉంటుందో మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు కదా,. ఇక హాసిని, ప్రజ్ఞ కార్ నుండి బయటికి దిగుతారు.ప్రజ్ఞ రాహుల్ ని లోపలి కి పిలుస్తుంది .రాహుల్ కి లోపలి రావటం ఇష్టం లేదు .తను రాను అని చెబుతాడు . ప్రజ్ఞ ఏ మాట వినవుగా అని మురళిని, హాసిని ని తీసుకొని లోపలి కి వెళుతుంది. హాసిని , మీరు రావచ్చుకదా ? అని రాహుల్ ని అడుగుతుంది. నాకు దేవుడి మీద అంత నమ్మకం లేదు అంటాడు రాహుల్.లోపలికి వచ్చి ఒక్క సారి చూడొచ్చు కదా... బయట నుండే ఎలా నమ్మను అని చెబుతారు. రండి రాహుల్ గారు అని పిలుస్తుంది హాసిని నవ్వుతూ. హాసిని ఆలా ముద్దుముద్దుగా పిలవడం ఆలస్యం వెంటనే వస్తాడు రాహుల్. ప్రజ్ఞ రాహుల్ రావడం గమనిస్తుంది,తనకోసమే పైకి వస్తున్నాడు అనుకుంటుంది.

ఆలా వారు గుడి నుండి బయటకు వస్తారు. ప్రజ్ఞకు అప్పుడే ఇంటికి వెళ్లాలని లేదు రాహుల్ కి ప్రపోజ్ చెయ్యడానికి సరి అయిన టైం దొరకడంలేదు. ఏమి చెయ్యాలి అని అనుకుంటూ ఉండగా..అంతలోనే ఫోన్ వస్తుంది ప్రజ్ఞకు. ప్రజ్ఞ ఫోన్ తీసి చూస్తుంది అది నీలిమ, కాల్ తీసి మాట్లాడుతుంది ప్రజ్ఞ. ఏంటమ్మా ? అని అడుగుతుంది ప్రజ్ఞ. ప్రజ్ఞ ఎక్కడ ఉన్నావ్? అని అడుగుతుంది నీలిమ. గుడి నుండి ఇప్పుడే బయటికి వచ్చాను అంటుంది ప్రజ్ఞ. సరే నువ్వు

ఎక్కడ ఉన్న వెంటనే ఇక్కడికి రా, నేను నీకు అడ్రెస్స్ షేర్ చేస్తాను అంటుంది నీలిమ. మామ్ ఇప్పుడా ? అని అడుగుతుంది ప్రజ్ఞ. ప్రజ్ఞ నువ్వు వెంటనే రావాలి అంతే అంటుంది నీలిమ. నువ్వు వచ్చేటప్పుడు హాసినిని తీసుకొని రాకు నువ్వు మాత్రమే రావాలి అంటుంది నీలిమ. సరే మామ్ అని కాల్ కట్ చేస్తుంది ప్రజ్ఞ.

ప్రజ్ఞ రాహుల్ తో "రాహుల్ , నువ్వు హాసిని ని ఇంట్లో డ్రాప్ చేస్తావా ? మామ్ అర్జెంటు గా రమ్మని ఫోన్ చేసింది నేను వెళ్ళాలి" అంటుంది ప్రజ్ఞ. రాహుల్ కి హ్యాపీ సరే అంటాడు. ఇక మురళి అడ్డుగా ఉన్నాడు ఎలా అని అనుకుంటాడు రాహుల్. మురళికి రాహుల్ , హాసినిని ఇష్టపడుతున్న విషయం చెబుతాడు .ఎలాగైనా తనతో టైం స్పెండ్ చెయ్యాలి అని అంటాడు రాహుల్. మురళి సరే నేను మరల కలుస్తాను, అల్ ది బెస్ట్ రాహుల్ , ఎక్కువ రోజులు వెయిట్ చెయ్యకుండా తొందరగా ప్రపోజ్ చెయ్యి అని చెప్పి వెళ్ళిపోతాడు మురళి.

# CHAPTER 7
# ఒంటరిగా రాహుల్ హాసిని !

చాప్టర్ 6

ఇక హాసిని, రాహుల్ ఇద్దరే మిగిలారు .చాలా సేపు మౌనంగానే ఉంటారు . హాసిని కూడా ఆ కల ప్రభావమో ఏమో కానీ రాహుల్ తో మాట్లాడటానికి చాలా బిడియ పడుతుంది. ఇక రాహుల్ ఇలా కాదు, ఎంత సేపు ఇలా మౌనంగా ఉండాలి, అని తానే మాట్లాడటం స్టార్ట్ చేస్తాడు. హాసిని ఇక వెళదామా ? అని అడుగుతాడు రాహుల్. హ సరే ! అంటుంది హాసిని. ఇద్దరు కారు దగ్గరకు వెళ్తూ ఉంటారు. అంతలోనే రాహుల్, హాసిని ఇక్కడ దగ్గరలోనే మంచి పార్క్ ఉంది వెళదామా? అని అడుగుతాడు. అంటే నువ్వు ఎలాగో ఇంట్లో ఒక్కటే ఉండాలి కదా, అందుకే కొంచెం సేపు బయట ఉండి వెళ్ళు అని అంటాడు రాహుల్.హాసిని ఇక ఏమి చెప్పలేక సరే అని అంటుంది.ఆలా వారు నడుస్తూ వెళ్తారు.అప్పుడు రాహుల్ , "హాసిని నీకు ఈ చీర చాలా బాగుంది " అని అంటాడు. అందుకు హాసిని" ఇది మా అమ్మ చీర , ఈ చీర కట్టుకుంటే తాను నాతోనే ఉన్నట్టు అనిపిస్తుంది" అని అంటుంది హాసిని. హాసిని ముఖం సడెన్ గా భాధగా అవుతుంది. రాహుల్ తన వైపు చూస్తాడు."బాధపడకు హాసిని అని అంటాడు రాహుల్. మన మంచి కోరేవారు ,ఈ లోకం నుండి

వెళ్లినా వారి ఆశీర్వాదం ఎప్పుడు మనతోనే ఉంటుంది ".మీ అమ్మ నీకు దూరం అయినా తాను ఎప్పుడు నీ మంచి కోరుతూ నీతోనే ఉంటుంది. "నీకు ఎప్పుడు మీ అమ్మ గుర్తుకు వచ్చిన కళ్ళు మూసుకొని తనతో నువ్వు గడిపిన హ్యాపీ డేస్ నీ  తలంచుకో, అప్పుడు మీ అమ్మ ఎప్పుడు నీకు పక్కనే ఉన్నట్టు అనిపిస్తుంది."అని అంటాడు రాహుల్.రాహుల్ తో మాట్లాడుతున్నప్పుడు ఎందుకో హాసినికి మనసులో ఒక ధైర్యం. రాహుల్ ఎప్పుడు నాతోనే ఉండాలి అని అనిపిస్తుంది హాసినికి. రాహుల్ వైపు ఆలా చూస్తుంది హాసిని,ఏంటి ఆలా చూస్తున్నావు అని అంటాడు రాహుల్. ఏమి లేదు రాహుల్.ఎందుకో నిన్ను చూసిన ప్రతి సరి నువ్వు చాలా దగ్గర మనిషిలా అనిపిస్తావు అంటుంది హాసిని. హాసిని ఆలా అనగానే రాహుల్ నవ్వుతాడు. దగ్గర మనిషి ఏంటి? ఇప్పుడు మనం మంచి ఫ్రెండ్స్ కదా ? అని అంటాడు రాహుల్. రాహుల్ కి తన మనసులోని మాట చెప్పాలని ఉంది. కానీ హాసిని ఏమనుకుంటుంది? కొంచెం కలివిడిగా మాట్లాడినంత మాత్రాన ప్రపోజ్ చేస్తే, ఇప్పుడు ఉన్న మంచి అభిప్రాయం కూడా పోతుంది.ముందుగా తాను నా గురించి ఏమనుకుంటుందో తెలుసుకోవాలి అని అనుకుంటాడు రాహుల్. అంతలోనే బోటింగ్ స్పాట్ వస్తుంది. రాహుల్ అది చూసి హాసిని నీకు ఈ ప్లేస్ గుర్తు ఉందా? అని అడుగుతాడు. హా గుర్తు ఉంది, మనం ఇక్కడ మొదట కూర్చున్నాం కదా? చాలా సేపు ఏమి మాట్లాడలేదు, ఆ రోజు నువ్వు అంటుంది హాసిని. హ అప్పుడు నాకు తెలుగు రాదూ, ఇప్పుడైతే నీకోసం నేర్చుకున్నాను అంటాడు రాహుల్. ఏంటి రాహుల్, నాకోసం

నేర్చుకున్నావా? అని అడుగుతుంది హాసిని. రాహుల్ కి ఏమి చెప్పాలో తెలియదు, అంటే నీ కోసం అనే కాదు, మా ఫ్రెండ్స్ కూడా తెలుగు వారే కదా అని అంటాడు రాహుల్. రాహుల్, వారితో నువ్వు ఇంగ్లీష్ లో కూడా మాట్లాడచ్చు కదా అని అంటుంది హాసిని. రాహుల్ హాసినిని చూసి నవ్వుతాడు. రాహుల్ నీకు ఒకటి చెప్పాలి అని అంటుంది హాసిని. ఏంటది అని అడుగుతాడు రాహుల్.రాహుల్, నాకు తమిళ్ వచ్చు అంటుంది హాసిని. రాహుల్ షాక్ అవుతాడు.ఏంటి, నీకు తమిళ్ వచ్చా? ఎందుకు నాతో చెప్పలేదు అని అడుగుతాడు రాహుల్. నువ్వు నన్ను అడగలేదు కదా రాహుల్ ?అని అంటుంది హాసిని. రాహుల్, నా ఫ్రెండ్ గోమతి అని తమిళమ్మాయి, మా ఇంటి పక్కనే ఉండేది.తనే నాకు తమిళ్ నేర్పించింది అని అంటుంది హాసిని. రాహుల్ కి చాలా సంతోషమవుతుంది. ఇంకేం మన పెళ్లయ్యాక నీతో మాట్లాడటానికి ఏం ఇబ్బంది ఉండదు అని తన మనసులో అనుకుంటాడు రాహుల్.

సరే హాసిని మనం బోటింగ్ కి వెళదామా ?అని అడుగుతాడు రాహుల్. రాహుల్ నాకు నీళ్లంటే చాలా భయం అని అంటుంది హాసిని. ఎందుకు అని అడుగుతాడు రాహుల్. రాహుల్ నా చిన్న వయసులో మా నాన్న చెరువులో పడి చనిపోయాడు అప్పట్టి నుండి, ఎక్కడ నీళ్లు చూసిన నాకు భయం వేస్తుంది. నేను రాను రాహుల్ అంటుంది హాసిని. అప్పుడు రాహుల్"హాసిని, ఏదో ఒక సారి జరిగిందని

ఎప్పుడు, అలాగే అవుతుందా ఏంటి? గతం వైపు చూస్తూ భయపడుతూ ఉంటే, భవిష్యత్తులోకి మనం వెళ్లలేము" అని అంటాడు రాహుల్" అయినా ,భయం ఎందుకు? నేను నీ పక్కనే ఉంటానుగా, నా వైపు చూడు, నేను నీ పక్కన ఉంటే నీకు ఏమి కాదు అని అంటాడు రాహుల్.ఎందుకో రాహుల్ మాటలు తనకు చాలా ధైర్యంగా అనిపిస్తాయి. సరే రాహుల్ అంటుంది హాసిని. ఇక రాహుల్, హాసిని ఇద్దరు బోట్ ఎక్కుతారు. రాహుల్ హాసిని భుజం మీద చెయ్యి వేస్తాడు.హాసిని కి ఏదో తెలియని పులకింత, గుండె చాలా ఫాస్ట్ గా కొట్టుకున్నట్టు అనిపిస్తుంది. రాహుల్ వైపు చూస్తుంది హాసిని. రాహుల్ నవ్వుతూ, భయపడకు అని, ఇంకో చెయ్యితో హాసిని చెయ్యి పట్టుకుంటాడు. హాసిని నీళ్ల వైపు చూడకుండా రాహుల్ ని చూస్తూ ఉంటుంది. ఇక బోట్ నుండి దిగుతారు ఇద్దరు. హాసిని ఏమైనా తిందామా ?అని అడుగుతాడు రాహుల్. హాసిని సైలెంట్ గా ఉంటుంది.పద అని రెస్టారెంట్ కు తీసుకు వెళ్తాడు. ఇక అక్కడే లంచ్ చేస్తారు ఇద్దరు. రాహుల్ కి హాసిని ఇంట్లో వదలాలని లేదు. ఇంకా కొంచెం సేపు తనతో ఉండాలని అనిపిస్తుంది. కానీ టైం అవుతుంది, హాసిని ఇంటికి వెళ్లకపోతే ఇంట్లో ఏమనుకుంటారు? అని అనుకుంటాడు రాహుల్. ఇక ఇద్దరు కార్ పార్క్ చేసిన ప్లేస్ కి వెళ్తూ ఉంటారు. దారిలో చాలా మంది లవర్స్ కనిపిస్తారు. అందులో ఇద్దరు కిస్ చేస్తూ కనిపిస్తారు. రాహుల్, హాసిని ఇద్దరు అది చూస్తారు. తెలియకుండానే వారి చూపులు కలుస్తాయి.హాసిని రాహుల్ ని చూసి చాలా సిగ్గు పడుతుంది.రాహుల్ కి అర్థమవుతుంది. హాసిని అది చూసి ఇబ్బంది పడుతుంది అని, రాహుల్

ఇక కార్ తీస్తాడు.హాసిని ముందు కూర్చో అని డోర్ ఓపెన్ చేస్తాడు.హాసిని,రాహుల్ పక్కన కూర్చుంటుంది.

ఇక ఇద్దరు కార్ లో వెళ్తూ ఉంటారు. అప్పుడు రాహుల్, హాసిని మరి నెక్స్ట్ ఏంటి? అని అడుగుతాడు. ఏమి ఉంటుంది రాహుల్.అని ముఖం భాధగా పెట్టుకుంటుంది హాసిని. ఏమైంది అని అడుగుతాడు రాహుల్."బాగా చదువుకొని, అమ్మని కారులో తిప్పాలని ఎన్నో కలలు కన్నాను , కానీ ఇప్పుడు తను నా దగ్గర లేదు. పై చదువులు చదవాలని ఉంది, కానీ బాబాయి ఇప్పటికే నా కోసం ఎంతో చేశారు. వారు నన్ను ఇంట్లో చూసుకోవడమే నాకు చేసే పెద్ద సహాయం..మల్లి పై చదువులు చదవడానికి వారిని సహాయం ఎక్కడ అడగను" అంటుంది హాసిని. హాసిని మాటలకు రాహుల్ కి చాలా భాధ వేస్తుంది.రాహుల్ కి ఒక ఆలోచన వస్తుంది , రాహుల్ వాళ్ళ డాడీ కి కాలేజీ లో మంచి పలుకుబడి ఉంది.అంతే కాకుండా చాలా మంది స్టూడెంట్స్ కి స్కాలర్షిప్ ద్వారా చదివిస్తున్నాడు, సో డాడీ ని హెల్ప్ అడగాలి అనుకుంటాడు రాహుల్.హాసిని , నేను రేపు వచ్చి మీ బాబాయితో మాట్లాడుతాను అని అంటాడు రాహుల్. హాసిని "వద్దు రాహుల్, వాళ్ళు ఏమనుకుంటారో" అని అంటుంది.హాసిని రేపు నేను మాట్లాడుతాను , భయపడకు ఏమి కాదు అని అంటాడు రాహుల్. ఇక ఇద్దరు ఇంటి ముందు ఆగుతారు. హాసిని

బాయ్ చెప్పి వెళుతుంది. రాహుల్ కూడా తన ఇంటికి వచ్చేస్తాడు.

ఇక రాహుల్ అదే రోజు డిన్నర్ కి కూర్చుంటాడు. తండ్రి సెల్వం కూడా వస్తాడు. హాయ్ రాహుల్, హౌ వస్ యువర్ డే అని అడుగుతాడు. ఎస్ డాడ్ ,గుడ్.డాడ్ మిమ్మల్ని ఒకటి అడగాలి ? అని అంటాడు రాహుల్. చెప్పు రాహుల్ అని అంటాడు సెల్వం.డాడ్ మా ఫ్రెండ్ హాసిని అని ,తాను అనాధ , తల్లి చనిపోయింది, మా ఫ్రెండ్ ప్రజ్ఞ వారి ఇంట్లోనే ఉంది. హాసిని చాలా మంచి అమ్మాయి, బాగా చదువుకుంది.ఇప్పుడు తనకు తల్లి,తండ్రి ఇద్దరు లేరు, తాను పై చదువులు చదవాలని అనుకుంటుంది . డాడ్ మీ ట్రస్ట్ నుంచి ఏదైనా హెల్ప్ చేస్తారా అని అడుగుతాడు రాహుల్. రాహుల్ నువ్వు నన్ను అడుగుతున్న ఫస్ట్ ఫేవర్ ఇది. చెయ్యకుండా ఉంటానా? తప్పకుండ ఛేద్దాం అని అంటాడు సెల్వం. రాహుల్ కి చాల హ్యాపీ,'' థాంక్స్ డాడ్'' అని అంటాడు రాహుల్.ఇక డిన్నర్ ఫినిష్ చేసుకొని రూమ్ కి వస్తాడు రాహుల్.

మరుసటి రోజు హాసిని వాళ్ళ ఇంటికి వస్తాడు రాహుల్. హాయ్ అంకుల్, హౌ అర్ యు అని అంటాడు రాహుల్ గుడ్ రాహుల్ నువ్వేంటి

ఇక్కడ? అని అడుగుతాడు నవీన్. రాహుల్ ని చూసి ప్రజ్ఞ, హాసిని ఇద్దరు హాల్ లోకి వస్తారు. అప్పుడు రాహుల్, అంకుల్ మీతో కొంచెం మాట్లాడాలి? అని అంటాడు. ఏంటి రాహుల్ చెప్పు అంటాడు నవీన్.అంకుల్ హాసిని ఇంట్లో ఖాళీగానే ఉంటుంది కదా? తనని కాలేజీ కి పంపిస్తే బాగుంటుంది కదా ?అని అడుగుతాడు రాహుల్. నేను అదే ఆలోచిస్తున్నాను రాహుల్. కానీ హాసిని చదివింది ఇండియాలో కదా, మరి ఇక్కడ జాయిన్ చెయ్యడం ఎలా అని ఆలోచిస్తున్నాను అని అంటాడు నవీన్. అంకుల్ మా డాడ్ హెల్ప్ చేస్తాను అని చెప్పారు. హాసినికి ఫ్రీ సీట్ ఇప్పిస్తారు. మీరు హాసినిని కాలేజీ కి పంపిస్తారా? అని అడుగుతాడు రాహుల్.నవీన్ కు చాలా సంతోషం అవుతుంది అలాగే రాహుల్, నాకు ప్రజ్ఞ , హాసిని ఇద్దరు ఒక్కటే తనని తప్పకుండ పంపిస్తాను అంటాడు నవీన్. ఇది మొత్తం నీలిమ, ప్రజ్ఞ వింటూ ఉంటారు. ఇంతలోనే హాసిని కాఫీ తీసుకొని వస్తుంది .అప్పుడు రాహుల్ కాఫీ తీసుకొని, హాసిని రేపు రెడీ గా ఉండు మనం కాలేజీ కి వెళ్ళాలి అంటాడు . హాసినికి చాలా సంతోషం వేస్తుంది. థాంక్స్ రాహుల్ అంటుంది హాసిని. ప్రజ్ఞ కు కొంచెం డౌట్ వస్తుంది ఏంటి రాహుల్ హాసిని పై ఇంత కేర్ తీసుకుంటున్నాడు అని అనుకుంటుంది. నీలిమకు హాసినిని కాలేజీ కి పంపటం ఇష్టం ఉండదు. రాహుల్ కాఫీ తాగి వెళ్ళిపోయాక , నీలిమ నవీన్ తో ఇలా అంటుంది. హాసిని కాలేజీ కి వెళ్తే ఇంట్లో పని ఎవరు చేస్తారు? అని అడుగుతుంది నీలిమ. నవీన్ కు కోపం వస్తుంది, ఏం హాసిని రాకముందు ఎవరు చేశారు,వాలే చెయ్యాలి అంటాడు నవీన్. నీలిమ కోపగించుకొని వెళ్తుంది.

ఇదంతా ప్రజ్ఞ చూస్తూ ఉంటుంది.రాహుల్ ఎందుకు హాసినిపై ఇంత ఇంటరెస్ట్ చూపిస్తున్నాడు? అని అనుకుంటుంది ప్రజ్ఞ . అప్పుడే ప్రజ్ఞకు వారిపై అనుమానం వస్తుంది.అయినా ఏమి జరుగుతుందో చూద్దాం అనుకుంటుంది ప్రజ్ఞ తన మనసులో.

# CHAPTER 8
# ప్రజ్ఞ ప్రేమను తెలుసుకున్న హాసిని !

చాప్టర్ 7

ఇక మరుసటి రోజు రాహుల్, హాసినిని తన కాలేజీ లో చేర్పిస్తాడు. హాసిని కి ఇంగ్లీష్ మాట్లాడటం సరిగ్గా రాదూ, అందుకే తనకు ఇతరులతో మాట్లాడాలంటే భయం. ఆ భయాన్ని పోగొట్టాలంటే తను పై చదువులు చదివితేనే మంచిది అని అనుకుంటాడు రాహుల్.అంతే కాకుండా, ఒకే కాలేజీ లో అయితే రోజు హాసిని తో మాట్లాడటానికి కూడా టైం దొరుకుతుంది అని అనుకుంటాడు.హాసిని కి అయితే చాలా సంతోషం , తన చదువును కంటిన్యూ చేస్తున్నందుకు , కొత్త వ్యక్తులు, అంతా కొత్తగా ఉన్నా,రాహుల్, ప్రజ్ఞ పక్కనే ఉంటారు అన్న ధైర్యం తనకి.ఇక ఫస్ట్ డే క్లాస్ అయితే కొంచెం కన్ఫ్యూషన్ గా ఉన్నా ,ఎలాగో మేనేజ్ చేసింది హాసిని. ఇక ఇంటికి వెళ్లే సమయంలో రాహుల్ ని కలిసి థాంక్స్ చెప్పాలనుకుంటుంది హాసిని. అందుకే తన కోసం వెతుకుతూ ఉంటుంది. రాహుల్ కాలేజీ కాంటీన్ లో కూర్చొని ఉంటాడు. రాహుల్ దగ్గరకు వస్తుంది హాసిని.రాహుల్, హాసినిని చూస్తాడు, హాయ్ హాసిని , ఎలా ఉంది ఫస్ట్ డే క్లాస్ అని అడుగుతాడు

రాహుల్.ఏదో మేనేజ్ చేసాను రాహుల్, కానీ” నా స్టడీస్ కంటిన్యూ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది , ఇదంతా నీ వల్లే జరిగింది. థాంక్ యు సో మచ్” రాహుల్, నువ్వు చేసిన ఈ హెల్ప్ ఎప్పటికి మరచిపోలేను అని అంటుంది హాసిని.హసీ ఎందుకు ఆలా మాట్లాడుతున్నావ్ ? నువ్వు నా ఫ్రెండ్ వి నీ కోసం ఆ మాత్రం చేయకూడదా? దీనికే పెద్ద పెద్ద మాటలును చెప్పి నన్ను దూరం చేస్తున్నావ్ అని అంటాడు రాహుల్. హాసిని రాహుల్ ని చూసి నవ్వుతుంది. తన చిరునవ్వు ను చూడగానే రాహుల్ మనసు చాలా సంతోషిస్తుంది. ఫ్రెండ్ ఏంటి ,? నువ్వు ఒప్పుకుంటే నిన్ను ఇక్కడే పెళ్లి చేసుకోవాలని ఉంది అని మనసులో అనుకుంటాడు రాహుల్. నీతో నా మనసులోని మాట చెప్పాలని ఉంది, కానీ చెప్పాక ఏమంటావో అనే భయం వేస్తుంది అని అనుకుంటాడు రాహుల్.అయినా ఇకపై నిన్ను చూడటానికి ఇంకా సాకులు వెతుకోవలసిన పని లేదు. రోజు నిన్ను ఇక్కడే చూసుకుంటాను అని అనుకుంటాడు రాహుల్."హే హాసిని, ఏమైనా తింటావా ?అని అడుగుతాడు రాహుల్.లేదు రాహుల్, ఇంటికి వెళ్తాను అని అంటుంది హాసిని. సరే పద !నిన్ను డ్రాప్ చేస్తాను అంటాడు రాహుల్ .లేదు రాహుల్, ప్రజ్ఞ వస్తానంది, తనకోసమే వెయిట్ చేస్తున్నాను అని అంటుంది హాసిని. అవునా , కానీ ప్రజ్ఞ ఏదో పని ఉంది ,స్నేహతో వెళ్ళాలి అని అందే అని అంటాడు రాహుల్.వీళ్లిద్దరు మాట్లాడుతూ ఉండటం దూరం నుండి స్నేహ, ప్రజ్ఞ చూస్తారు. అప్పుడు స్నేహ , ప్రజ్ఞ ! రాహుల్ హాసినిపై కొంచెం ఎక్కువ కేర్ తీసుకుంటున్నట్టు ఉన్నాడు కదా? తను పరిచయం అయ్యాక, మనతో బయటికి రావడమే

మానేసాడు, ముందులా లేడు"అని అంటుంది స్నేహ. నేను అదే గమనిస్తున్నాను అని అంటుంది ప్రజ్ఞ.

ఇక రాహుల్, హాసిని నువ్వు వెయిట్ చెయ్యడం వేస్ట్. పదా నేను డ్రాప్ చేస్తాను అని హాసిని ని తీసుకువెళ్తాడు. ఇదంతా చూస్తున్న ప్రజ్ఞకు చాలా కోపం వస్తుంది.నేను చెల్లి, చెల్లి అని నెత్తిన పెట్టుకున్నాను. కానీ ఇది ఇప్పుడు నా ప్రేమకే అడ్డుగా వచ్చేలా ఉంది. అసలు రాహుల్ కి తనని ఎందుకు పరిచయం చేసానా? అని అనుకుంటుంది ప్రజ్ఞ.ఎలాగైనా వీరిని దూరం చేయాలి అని అనుకుంది ప్రజ్ఞ.సరియైన టైం కోసం ఎదురు చూస్తుంది ప్రజ్ఞ. కానీ ప్రజ్ఞ  ఎంత ప్రయత్నిచిన , వారి స్నేహం ఇంకా దగ్గర అవుతుందే కానీ దూరం అవటం లేదు. అలా ఆరు నెలలు గడుస్తాయి.రాహుల్ కి హాసిని మరింత దగ్గర అవుతుంది.కాలేజీ లో అందరికి వారు మంచి ఫ్రెండ్స్ అని తెలిసేలా ఫేమస్ అవుతారు మరి.

అలా ఒక రోజు రాత్రి , ప్రజ్ఞ , హాసిని ఇద్దరు బెడ్ మీద పడుకొని ఉంటారు. అప్పుడే రాహుల్ దగ్గర నుండి ఫోన్ వస్తుంది హాసినికి . హాసిని తీసి చూస్తుంది. అరే! హాసిని నీకు మొబైల్  ఎక్కడిది? అని అడుగుతుంది ప్రజ్ఞ. అది ప్రజ్ఞ, రాహుల్ గిఫ్ట్

ఇచ్చాడు అని అంటుంది హాసిని. అంతలోనే రాహుల్ మరలా కాల్ చేస్తాడు. హాసిని ఒక్క నిమిషం ప్రజ్ఞ , అని కాల్ మాట్లాడటానికి రూమ్ నుండి బాల్కనీ కి వస్తుంది. హలో హాసిని , అని అంటాడు రాహుల్. హాయ్ రాహుల్, ఏంటి?ఈ టైం లో కాల్ చేసావ్ అని అడుగుతుంది హాసిని. ఏమి లేదు హాసిని ఊరికే ఫోన్ చేసాను.తిన్నావా? అని అడుగుతాడు రాహుల్. హ ఇప్పుడే తిని రూమ్ లోకి వచ్చాను రాహుల్ . నువ్వు తిన్నావా అని అడుగుతుంది హాసిని. హ హాసిని తిన్నాను. నువ్వు యేవో, నోట్స్ కావాలని అడిగావు కదా? నేను నాకు తెలిసిన ఫ్రెండ్ ని అడిగాను. తను షేర్ చేసాడు. అది నీకు షార్ చేస్తాను చూడు , నీకు యూస్ అవుతుంది అని అంటాడు రాహుల్. థాంక్స్ రాహుల్ అని అంటుంది హాసిని. ఇలా వాళ్లిదరు చాలా సేపు మాట్లాడుకుంటారు . ఇక రూమ్ లోకి వస్తుంది హాసిని.

అప్పుడు ప్రజ్ఞ , హాసిని నువ్వు రాహుల్ గురించి ఏమనుకుంటున్నావ్ ?అని అడుగుతుంది . ఏమి ఉంది ప్రజ్ఞ , తను నాకు మంచి ఫ్రెండ్,నా స్టడీస్ కి హెల్ప్ చేసాడు. తన మీద గౌరవం కూడ అని అంటుంది హాసిని.అప్పుడు ప్రజ్ఞ హాసిని నీతో ఒకటి చెప్పాలి అని అంటుంది. ఏంటి ప్రజ్ఞ అని అడుగుతుంది హాసిని."హాసిని, నేను రాహుల్ మంచి ఫ్రెండ్స్ అని మీ అందరికి తెలుసు.అతను ఎంతో మంచి వాడు.తను చేసే ప్రతి పనికి నేను చాలా అట్రాక్ట్ అయ్యాను , మా ఫ్రెండ్షిప్ ఎప్పుడు ,ప్రేమగా మారిందో నాకే తెలియదు"అని

అంటుంది ప్రజ్ఞ. ప్రజ్ఞ మాటలకి హాసిని కి గుండె పగిలినంత పని అయింది. కళ్ళలో నీరు ఆగడం లేదు. అయినా సర్దుకొని వింటుంది హాసిని.

అప్పుడు ప్రజ్ఞ , రాహుల్ కి కూడా నేనంటే ఇష్టమే ..అందుకే ఎంతో మంది తన చుట్టూ తిరుగుతూ ఉన్నా , ఎవరిని పట్టించుకోకుండా నాతో మంచి స్నేహం చేస్తున్నాడు అని అంటుంది ప్రజ్ఞ.అసలు రాహుల్ నన్ను ఎంత అభిమానిస్తాడో నువ్వు చూస్తున్నావుగా? అని అడుగుతుంది ప్రజ్ఞ.హాసిని కి నాలుక ఎండిపోతుంది. ఏమి చెప్పాలో తెలియడం లేదు. అవును అని అంటుంది హాసిని .అవును హాసిని , రాహుల్ కి కూడా నామీద ప్రేమ ఉంది. అయినా బయటపెట్టడం లేదు . అందుకే నేనే తనకు నెక్స్ట్ వీక్ నా బర్త్ డే రోజు ప్రపోజ్ చేద్దాం అని అనుకుంటున్నాను అని అంటుంది ప్రజ్ఞ.హాసిని ఈ మాటలు వినగానే ఏడుపు ఆగడం లేదు. ప్రజ్ఞ నేను వాటర్ తీసుకువస్తాను అని అక్కడి నుండి బయటికి వస్తుంది హాసిని.హాసిని కిచెన్ లోకి వచ్చి గట్టి గా ఏడుస్తుంది. కొంచేము సేపు ఆలోచిస్తుంది. అయినా నేను ఎందుకు ఏడుస్తున్నాను ?ప్రజ్ఞ ,రాహుల్ , నా అక్క నా ఫ్రెండ్ వీరు ఇద్దరు కలవడం మంచి విషయమే కదా ? నేనేందుకు ఏడవాలి? అయినా రాహుల్ నా మీద చూపిస్తున్న జాలిని నేను తప్పుగా అర్ధం చేసుకున్నాను , అసలు నేను మధ్యలో వచ్చాను.నేను వీరి ఇద్దరి ప్రేమకు ఎందుకు అడ్డుగా నిలబడాలి? అని అనుకుంటుంది హాసిని. అప్పుడే తన మనసులో

రాహుల్ మీద ఉన్నా ప్రేమను చంపుకుంటుంది.ఇకపై ఎప్పుడు రాహుల్ కి నేను దగ్గర అవ్వకూడదు, తనతో మాట్లాడకూడదు అని అనుకుంటుంది హాసిని.

# CHAPTER 9
# రాహుల్ ప్రేమను నిరాకరించినా హాసిని !!

# CHAPTER 10

# రాహుల్ ప్రజ్ఞ ప్రేమను అంగీకరిస్తాడా?

చాప్టర్ 9

ఇక హాసిని ఇండియాలో తన సొంత ఊరు అయినా అనంతసాగరం కి వెళ్ళిపోతుంది. హాసిని తన ఊరికైతే వచ్చింది కానీ, ఆలోచనలు అంత రాహుల్ పైనే ,రాహుల్ ని తలంచుకొని చాలా భాధ పడుతుంది హాసిని.రాహుల్ ని చాలా భాధ పెట్టాను, కానీ ఏం చెయ్యను ? ప్రజ్ఞ ప్రేమకు అడ్డు ఎలా ఉండను? అని అనుకుంటూ తనలో తాను కుమిలి పోతుంది.ఇక రాహుల్ అయితే హాసిని ప్రేమను మరచిపోలేక పోతాడు, ఎటు చూసిన, ఏం చేసిన హాసిని జ్ఞాపకాలే వస్తూ ఉంటాయి రాహుల్ కి.రాహుల్ తల్లి, తండ్రి ఎంత ప్రయత్నించిన లాభం లేదు,తన ఆలోచనలు అంత హాసిని నిండిపోయింది. ఒక నెల గడిచిపోతుంది.రాహుల్ ,స్విట్జర్లాండ్ నుండి అమెరికా కి వస్తాడు.హాసిని మాత్రం ఇండియా లోనే ఉండి పోతుంది. నవీన్ ఫోన్ చేసి పిలిచినా రాదూ హాసిని. తనకి ఇక్కడే ఉండాలని ఉందని, తాను ఇకపై అమెరికా కు రానని చెబుతుంది హాసిని. నవీన్ కి హాసిని ఎందుకు ఇలా చేస్తుందో అర్థం కాదు.కానీ హాసిని

ఆనందమే తనకి కావలి, తన నిర్ణయాన్ని ఒప్పుకుంటాడు నవీన్.

రాహుల్ పడుతున్న భాధను చూస్తుంది ప్రజ్ఞ , అతని బాధని అర్ధం చేసుకుంటుంది. అందుకే తన ప్రేమతో, ఆ బాధని పోగొట్టాలి అని అనుకుంటుంది ప్రజ్ఞ .ఒక రోజు సాయంత్రం రాహుల్ ని పార్క్ రమ్మని పిలుస్తుంది ప్రజ్ఞ , రాహుల్ వస్తాడు.రాహుల్ తో నెమ్మదిగా మాట్లాడుతుంది ప్రజ్ఞ.రాహుల్ నువ్వు ఎందుకు ఇలా ఉన్నవో నాకు తెలుసు అని అంటుంది ప్రజ్ఞ.రాహుల్ ఆశ్చర్యంగా తన వైపు చూస్తాడు. అయినా నీకు తాను సెట్ అవదు రాహుల్.అంటుంది ప్రజ్ఞ. రాహుల్ కి తన మాటలు నచ్చకపోయినా ఎందుకో అక్కడే కూర్చుండిపోతాడు.అప్పుడు ప్రజ్ఞ ఇంకా మాట్లాడుతూ, నీతో ఎన్నో రోజులుగా ఒక మాట చెప్పాలని అనుకుంటూ ఉన్నాను రాహుల్, కానీ కరెక్ట్ టైం అయితే రాలేదు.ఆ మాట ఈ రోజు నీతో ఎలాగైనా చెప్పాలి అని అంటుంది ప్రజ్ఞ. రాహుల్ ఏంటా మాట అని అడుగుతాడు.నువ్వు ఇంతగా భాధ పడుతున్న నీ వైపు రాలేదు అంటే తనకి నీ మీద ప్రేమ లేదు అని తెలుసుకో రాహుల్, ఒకే వైపుగా నువ్వు ఎన్ని రోజులు తన కోసం వెయిట్ చేసిన వేస్ట్ కదా? అందుకే మనం న్యూ లైఫ్ స్టార్ట్ చేద్దాం . రాహుల్ ప్రజ్ఞ వైపు చూస్తాడు. అప్పుడు ప్రజ్ఞ, రాహుల్ చెయ్యి పట్టుకుంటుంది.రాహుల్ ఇదిగో నా వైపు చూడు, నా మనసులో నువ్వు ఉన్నావు.... నీ కోసం,నీ ప్రేమ కోసం ఎన్నో

రోజులుగా ఎదురు చూస్తూ ఉన్నాను.నన్ను అర్థం చేసుకో రాహుల్, నాతో ఉంటె నీకు ఏ భాధ రానివ్వను. మనం సంతోషంగా ఉందాం రాహుల్. నువ్వు ఒకే అని ఒక్క మాట చెప్పు అంత నేను చూసుకుంటాను రాహుల్ అని అంటుంది ప్రజ్ఞ.రాహుల్ కి ఎందుకో ప్రజ్ఞ మాటలు కు బదులు చెప్పలేక పోతాడు. కొంచెం సేపు ఆలోచించి... నా మనసులో హాసిని నిండి ఉంది... తన స్థానాన్ని ఎవరికి ఇవ్వలేను.. నీకు ఒకే చెప్పలేను..ఎవరిని మరల ప్రేమించటానికి నా మనసు ఒప్పుకోదు.. అని అంటాడు రాహుల్. ప్రజ్ఞ కు కోపం వస్తుంది, అయినా బయటికి చూపించకుండా, మరల నెమ్మదిగా మాట్లాడటం స్టార్ట్ చేస్తుంది.హాసిని నిన్ను వద్దని ఇండియా కి వెళ్లిపోయింది రాహుల్, ఇక మరల ఎప్పటికి తిరిగి రాను అని కూడా చెప్పింది.. తను ఒక పాస్సింగ్ క్లౌడ్ మాత్రమే రాహుల్. నేను నీతో ఎప్పటికి ఉంటాను,మనం పెళ్లి చేసుకుందాం, న్యూ లైఫ్ స్టార్ చేద్దాం ,మన జర్నీ హ్యాపీ గా ఉంటుంది అని అంటుంది ప్రజ్ఞ.

రాహుక్ కి ప్రజ్ఞ మాటలు విన్నగా హాసిని ఎందుకు ఇలా చేసి ఉంటుంది అనే ప్రశ్నకు జవాబు దొరుకుతుంది. కానీ కంఫర్మ్ గా తెలియక పోయిన.. తాను ప్రజ్ఞ కోసం ఇలా చేసి ఉండొచ్చు అనే డౌట్ అయితే వస్తుంది రాహుల్ కి.అప్పుడు రాహుల్, ప్రజ్ఞ చేతిలో నుండి చెయ్యి తీస్తాడు.నువ్వు ఎంత చెప్పిన నా మనసు మారదు.నువ్వు నాకు మంచి ఫ్రెండ్ వి మాత్రమే ,

నా ఫీలింగ్స్ అన్ని హాసిని మీదనే ఉన్నాయి, నిన్ను ఎప్పుడు అలాచూడలేదు, ఇంకా ఎప్పటికి అలా చూడను కూడా .నా  మనసులో హాసిని కి తప్ప వేరొకరికి  చోటు లేదు .చేసుకుంటే హాసినిని చేసుకుంటాను. లేదంటే ఒక్కడినే ఉండిపోతాను అని అంటాడు రాహుల్.రాహుల్ అలా తెగ్గించి చెప్పే సరికి ఏమి చెయ్యలేక , ఇక ఏమి మాట్లాడకుండా భాధగా వెళ్ళిపోతుంది ప్రజ్ఞ. కానీ రాహుల్ ని అలా చూడటం తన వళ్ళ కావడం లేదు. అసలు హాసిని నిజంగానే రాహుల్ ని ప్రేమించిందా అని కూడ తెలియదు. ఏం చెయ్యాలి అని ఆలోచిస్తూ ఇంటికి వచ్చేస్తుంది ప్రజ్ఞ. రాహుల్ మీద తనకున్న ప్రేమను చంపుకుంటుంది.

అలా ఒకరోజు, రాహుల్ కి హాసిని ఎందుకు ఇలా చేసిందో నిజం తెలుసుకుంటాడు, ఇక డౌట్ ఏమి లేదు హాసిని కూడా నన్ను ప్రేమించింది అని తెలుసుకుంటాడు రాహుల్.ఇప్పుడు హాసినిని వెంటనే చూడాలని ఉంది, తన మనసులో ఎంత భాధ పడి ఉంటుంది. తనని వెంటనే కలవాలి అని అనుకుంటాడు. కానీ హాసిని ఇండియాలో ఎక్కడ ఉందో కూడా సరిగ్గా తెలియదు రాహుల్ కి.అదే కాకుండా హాసిని ఇంకెప్పటికీ అమెరికాకు రానని తెగించి చెప్పేసింది , నేనే ఇండియా కి వెళ్ళాలి. తనని కలవాలి, లేదంటే తనని ఇంకెప్పటికీ చూడలేనేమో అని అనుకుంటూ , ప్రజ్ఞ సహాయం అడుగుతాడు రాహుల్.ప్రజ్ఞ ఇప్పుడైతే వారిని కలపాలనే అనుకుంటుంది.

అందుకే హాసిని అడ్రస్ రాహుల్ కి ఇస్తుంది ప్రజ్ఞ. రాహుల్ కి అల్ ది బెస్ట్ అని చెప్పి హ్యాపీ గా రాహుల్ ని పంపిస్తుంది .

ఇక రాహుల్ నేరుగా ఇంటికి వస్తాడు, హాసిని పై తనకున్న ఫీలింగ్స్ ని సెల్వం, ప్రియా కు చెబుతాడు రాహుల్ . తాను లేకుండా ఉండలేనని, వారి ప్రేమను ఎలాగైనా ఒప్పుకోవాలని బతిమాలుతాడు రాహుల్. ఇద్దరిని పట్టుకొని ఏడుస్తాడు రాహుల్. అప్పుడు సెల్వం రాహుల్ తో ఇలా అంటాడు. రాహుల్ ప్రేమకు మేమెప్పుడూ వ్యతిరేకం కాదు, నీకు తెలుసా, నేను మీ అమ్మను ప్రేమించాను, మా ఇంట్లో మా పెళ్ళికి ఒప్పుకోలేదు. ఎందుకంటే నేను క్రిస్టియన్ , మీ అమ్మ హిందూ. మా పెద్దలు మా ప్రేమని అంగీకరించలేదు. కానీ నేను ప్రియని వదిలి వెళ్లిపోవడానికి ఇష్ట పడలేదు, వారితో పోరాడాను. చివరికి వారే మా పెళ్ళి ఒప్పుకునేలా చేసి తనని పెళ్లి చేసుకున్నాను.నిజమైన, పవిత్రమైన ప్రేమకు మా సపోర్ట్ ఎప్పుడు ఉంటుంది. మీ ప్రేమ నిజమైనది అయితే మిమ్మలిని అది తప్పకుండ కలుపుతుంది అని అంటాడు సెల్వం. తల్లి ప్రియా కూడ హాసినిని తీసుకురమ్మని చెబుతుంది. తల్లి , తండ్రి అలా అనడం తో రాహుల్ కి చాలా సంతోషిస్తాడు రాహుల్.ఇక ఇండియాకి వెళ్ళడానికి ఎయిర్పోర్ట్ కి వస్తాడు .24 గంటల ప్రయాణం ఎలా సాగిందో కూడా తెలియలేదు.రాహుల్, హాసినిని కలిసే సంతోషం తో హైదరాబాద్ ఎయిర్పోర్ట్ లో దిగుతాడు. ఇక అక్కడ నుండి అనంతసాగరం

మరలా 8 గంటల ప్రయాణం.ట్రయిన్ ఎక్కి కూర్చుంటాడు రాహుల్.ఎదురుగా ఉన్న అతనితో పరిచయం ఏర్పడుతుంది రాహుల్ కి. హాయ్ అండి నేను రాహుల్ అని చెయ్యి ఇస్తాడు రాహుల్,అతను కూడా హాయ్ నేను ప్రవీణ్ అని చేయి కలుపుతాడు. మీరు ఎక్కడిదాకా ట్రావెల్ అని అడుగుతాడు ప్రవీణ్ , నేను నెల్లూరు వరకు వెళ్ళాలి అంటే, నేరుగా నెల్లూరు అయితే కాదు ఒక చిన్న పల్లెటూరు అని చెబుతాడు రాహుల్.మీ బాగ్ అవి చూస్తుంటే ఎయిర్పోర్ట్ నుడి వచిన్నట్టు ఉన్నారు అని అంటాడు ప్రవీణ్ . హ అవును మాది అమెరికా, ఇక్కడ ఒక ఫ్రెండ్ కోసం వచ్చాను అని అంటాడు రాహుల్. గర్ల్ ఫ్రెండ్ ఆ? అని అడుగుతాడు ప్రవీణ్ .. అంటే ఇప్పటికి అయితే మంచి ఫ్రెండ్ ఇక మీదటే గర్ల్ ఫ్రెండ్ అవ్వాలి అని అంటాడు రాహుల్ నవ్వుతూ... ఏంటి అలా అంటున్నవ్ అని అడుగుతాడు ప్రవీణ్.రాహుల్, తాను, హాసిని గురించి మొత్తం చెప్పుకుంటూ వస్తాడు రాహుల్. ప్రవీణ్ మొత్తం విన్నాక , మీ కథ వింటుంటే తనకి నీ మీద ప్రేమ ఉన్నట్టే అనిపిస్తుంది.కానీ ఎందుకు నిన్ను వదిలేసి వెళ్ళింది అని అడుగుతాడు ప్రవీణ్. అందుకు రాహుల్ , నవ్వుతూ ఆ ప్రశ్న నేను తనని అడగాలి అంటాడు.ఇలా ఇద్దరు నెల్లూరు లో దిగుతారు. ప్రవీణ్ తన నెంబర్ రాహుల్ కి ఇస్తాడు. ఏదైనా అవసరం ఉంటె తప్పకుండ నాకు కాల్ చెయ్యి, తప్పకుండ నీకు హెల్ప్ చేస్తాను అని చెప్పి వెళ్ళిపోతాడు ప్రవీణ్ . రాహుల్ కి ప్రవీణ్ ఒక మంచి స్నేహితుడుగా గుర్తు ఉండి పోతాడు. ఇక రాహుల్ అయితే నెల్లూరు లో దిగి అక్కడ నుండి అనంతసాగరం వెళ్లే బస్సు ఎక్కుతాడు. బస్సు

గ్రామానికి దగ్గరగా వస్తుంటే హాసిని చాలా దగ్గరలో ఉన్న అనుభూతి చెందుతాడు రాహుల్.

# CHAPTER 11
# హాసిని ఎక్కడుంది?

చాప్టర్ 10

అప్పుడు అనంతసాగరం లో బస్సు ఆగుతుంది.రాహుల్ బస్సు స్టాండ్ లో దిగి, అటూ ఇటూ చూస్తాడు.ఊరు కొత్త ఎవరిని అడగాలో తెలియదు.బస్సు స్టాండ్ ప్రక్కనే ఒక టీ స్టాల్ ఉంటుంది.టీ స్టాల్ లో టీ తాగుతాడు రాహుల్. టీ స్టాల్ లో ఉండే అబ్బాయిని అడ్రస్ చూపించి అడుగుతాడు.ఈ రోడ్డు కి స్ట్రెయిట్ గా వెళ్ళండి, దారిలో వారికి అడ్రస్ చూపించండి ఇంటిని చూపిస్తారు అని అంటాడు ఆ అబ్బాయి.ఇక రాహుల్ రోడ్డుపై నడుస్తూ ఉంటాడు.ఆలా దారి అడుగుతూ హాసిని ఇంటిని అయితే చేరుకుంటాడు రాహుల్.డోర్ దగ్గరికి వెళ్లి చూస్తే లాక్ చేసి ఉంటుంది.కాసేపు అక్కడే కూర్చుండిపోతాడు రాహుల్ ఆలా కొంత సేపటికి పక్కింటి బామ్మా బయటికి వస్తుంది. రాహుల్ డోర్ దగ్గర కూర్చొని ఉండటం చూసి , ఎవరు కావాలి నాయన? ఏంటి ఇక్కడ కూర్చొని ఉన్నావు ?అని అడుగుతుంది బామ్మ. బామ్మా నేను రాహుల్, హాసిని కోసం వచ్చాను, హాసిని క్లాస్ మెట్ ని అని అంటాడు రాహుల్.హాసిని ఇప్పుడే రాదూ నాయన, తాను పొలం దగ్గర ఉండే తన అమ్మ సమాధి దగ్గరికి వెళ్ళింది.సాయంత్రమే వస్తుంది, సరే మా

ఇంటికి రా భోజనం చేసి వెళ్లుదువు గాని అని పిలుస్తుంది బామ్మ . అందుకు రాహుల్, పర్లేదు బామ్మ ఇప్పుడే తినే బస్సు ఎక్కి వచ్చాను, హాసిని ఉండే పొలం ఎలా వాళ్లలో దారి చెప్పండి ? అని అడుగుతాడు రాహుల్. బామ్మ దారి చూపిస్తుంది.

ఇక రాహుల్ హాసిని చూడటానికి పరుగున వెళ్తాడు, దారి మధ్యలో ఫ్లవర్ షాప్ కనిపిస్తుంది. అక్కడే హాసిని కి  పసుపు రోజా ల బుకే ఒకటి తీసుకుంటాడు రాహుల్.హాసిని పొలం లోకి వస్తాడు.అక్కడ హాసిని పొలం మధ్యలో ఉన్న తల్లి సమాధి దగ్గర కూర్చొని ఉంటుంది.అప్పుడు హాసిని తల్లితో ఇలా చెప్పుకుంటూ వస్తుంది, అమ్మ రాహుల్ ని చాలా బాధపెడుతున్నాను.నా మనసులోని ప్రేమని దాచి తనని ఏడిపిస్తున్నాను, కానీ ఏమి చేయను పిన్ని ,బాబాయి నన్ను ఆదరించారు,ప్రజ్ఞ ఇష్టపడిన వ్యక్తిని నేను ఎలా ప్రేమించను?నేను దూరం అయితేనే ప్రజ్ఞ, రాహుల్ దగ్గర అవుతారు.రాహుల్ ఇప్పుడు కోపంగా ఉన్న , తర్వాత ప్రజ్ఞ మంచి తనానికి తప్పకుండ తనని అర్థం చేసుకుంటాడు. అందుకే ఇకపై అమెరికాకి వెళ్ళను, ఇక్కడే ఏదైనా మంచి ఉద్యోగం చేసుకుంటాను అని తల్లితో తన భాధ చెప్పుకుంటుంది హాసిని.దూరం నుండి రాహుల్ హాసినిని చూస్తాడు, కానీ మాటలు వినిపించవు.హాసిని అని పిలుస్తాడు రాహుల్.హాసిని నుండి తుడుచుకొని వెనక్కి తిరిగి చూస్తుంది.రాహుల్ ని చూసి ఆశ్చర్య పడుతుంది.రాహుల్ నువ్వెంటి ఇక్కడికి వచ్చావు?

అని అడుగుతుంది హాసిని.అప్పుడు రాహుల్ నీ కోసమే వచ్చాను హాసిని అని అంటాడు. నిన్ను అమెరికాకి తీసుకువెళ్లాలి రా హాసిని అని అంటాడు రాహుల్.రాహుల్ నీకు ముందే చెప్పాను నా మనసులో నువ్వు లేవని అయినా ఎందుకు ఇంత దూరం వచ్చావు? అని అడుగుతుంది హాసిని.

హాసిని నా మీద ఎలాంటి అభిప్రాయం లేదా అని అడుగుతాడు రాహుల్. అవును అని నీకు ముందే చెప్పాను గా రాహుల్ అని అంటుంది హాసిని. అప్పుడు రాహుల్" హాసిని , నీకు నా మీద ఎలాంటి అభిప్రాయం ఉందో నాకు తెలుసు అని అంటాడు .ఒక్క సారి ఈ డైరీ చూడు నీకు నా మీద ఎలాంటి అభిప్రాయం ఉందో తెలుస్తుంది అని తన బాగ్ లో ఉండే డైరీ ని బయటికి తీసి చూపిస్తాడు రాహుల్. హాసిని ఆ డైరీ చూడగానే ,ఆశ్చర్యం వేస్తుంది ఎందుకంటే అది హాసిని రాసిన డైరీ, కానీ అది రాహుల్ చేతికి ఎలా వచ్చింది అని ఆలోచిస్తుంది హాసిని.ఇది నా చేతికి ఎలా వచ్చిందా అని ఆలోచిస్తున్నావా? అని అడుగుతాడు రాహుల్.

అసలు ఆ రోజు ప్రజ్ఞ రాహుల్ ని పార్క్ లో కలిసి మాట్లాడిన తర్వాత, ఇంటికి భాధగా వస్తుంది, తన రూంలో ఉండే ఐటమ్స్ అన్ని కోపం

తో క్రిందకి తోస్తుంది ప్రజ్ఞ. అప్పుడే హాసిని రాసిన డైరీ దొరుకుతుంది ప్రజ్ఞకి.డైరీ ఓపెన్ చేసి చూస్తుంది.హాసిని రాహుల్ ని ఎంతగా ప్రేమించిందో, ఎంతగా తనని ఆరాధించిందో , రాహుల్ ని వర్ణిస్తూ ప్రతి పేజీ ని ప్రేమగా రాసుకుంది హాసిని .హాసిని ప్రజ్ఞ కోసం తన ప్రేమను వదులుకుంటున్నాను అని రాసి ఉంటుంది.అది చదివి తన తప్పును తెలుసుకుంటుంది ప్రజ్ఞ.రాహుల్ చేతికి హాసిని డైరీ ఇస్తుంది ప్రజ్ఞ. హాసిని డైరీ ని చదివిన రాహుల్ కి హాసిని తనని ఎంతగా ప్రేమించిందో తెలుసుకొని చాలా సంతోషిస్తాడు. అలా రాహుల్ అమెరికా నుండి ఇండియా కు వస్తాడన్న మాట.

అప్పుడు హాసిని ప్రజ్ఞ నీకు డైరీ ఇవ్వడం ఏంటి ?అని అడుగుతుంది.అందుకు రాహుల్, చూడు ప్రజ్ఞ నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే , ప్రజ్ఞ మన ప్రేమను అర్ధం చేసుకుంది.ఇక మన మధ్యలోకి ప్రజ్ఞ రాదు, మనం కలిసిన విషయం తెలిస్తే ఎంతో సంతోషిస్తుంది ప్రజ్ఞ అని అంటాడు రాహుల్.హాసిని కి ఏమి అర్ధం కాదు ఆలా ఆలోచిస్తూ నిలబడి ఉంటుంది.అప్పుడు రాహుల్ హాసిని ని తన దగ్గరకు తీసుకుంటాడు.ఇక హాసినితో ఇలా అంటాడు" అప్పుడు చెబుతున్నాను, ఇప్పుడు చెబుతున్నాను.. నా మనసులో ఉండేది నువ్వే, ఎప్పటికి ఆ చోటు ఎవరికి ఇవ్వలేను.. నీతో నా ఫ్యూచర్ ని కలలు కంటున్నాను, నీతో జీవితాంతం సాగాలి అని అనుకుంటున్నాను.వేరే ఎవరిని నీ స్థానంలో

ఊహించుకోలేను.నువ్వు లేకుంటే నా జీవితమే లేదు హాసిని, ఇప్పటికైనా నీ మనసు మార్చుకో... నీ మనసులోని మాట చెప్పు నాకు వినాలని ఉంది అని అంటాడు రాహుల్. రాహుల్ మాటలకు హాసిని కి సంతోషం ఆగదు. రాహుల్ ని గట్టిగా హత్తుకుంటుంది హాసిని. ఐ లవ్ యు రాహుల్ అని చెబుతుంది. రాహుల్ తన చేతిలోని బుకే ఇస్తాడు. ఇద్దరు ఆ బుకే ని హాసిని వారి తల్లి సమాధి దగ్గర పెట్టి తల్లి ఆశీర్వాదాని తీసుకుంటారు. అలా పొలంలో ఇద్దరు నడుచుకుంటూ వెల్తూ ఉంటారు.

అప్పుడు రాహుల్ అయితే అమెరికా కి వస్తున్నావుగా అని అడుగుతాడు .తప్పకుండా రావాలా? అని అడుగుతుంది హాసిని.మరి పెళ్లి తర్వాత భర్త తోనే కదా భార్య ఉండాలి, ఇండియాలో ఉంటున్నావ్ నీకు ఇది తెలిసే ఉంటుంది గా అని అంటాడు రాహుల్ నవ్వుతూ. అందుకు హాసిని అంతలోనే భార్య దాకా వచ్చేసావా? అని అంటుంది హాసిని.ఇప్పుడేంటి, నిన్ను ప్రేమించిన మొదటి రోజే అనుకున్న నువ్వే నా భార్య వని!ఇన్ని రోజులు నిన్ను వదిలి ఉన్నాను ఇక ఎప్పటికి ఒక్క క్షణం కూడా వదిలి ఉండలేను అని , హాసినిని దగ్గరకు తీసుకొని గట్టిగా పెదవులపై ముద్దు ఇస్తాడు రాహుల్.